# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 28, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## రాజన్న గోవులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

రాజన్న ఆలయ గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వేములవాడ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోవులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా చేశారు.

2లో...

## ఘనంగా మహాపడిపూజ ఉత్సవం

**26 ఏళ్లుగా వారే దాతలు.. అధ్యాత్మికతకు అంతటా మా సహకారం కొనసాగిస్తాం**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గత రెండు మాసాలుగా కొనసాగుతున్న అయ్యప్ప స్వామి మండల.. జ్యోతి.. మెట్ల పూజలకు స్వాములు మాలలు ధరించి, కార్తీకమాసం మొదలుకుని, మండల పూజ ముగింపు ఉత్సవం డిసెంబర్ 26 అర్ధరాత్రి వరకు కొనసాగిన మండల పూజల్లో మహాపడిపూజ ఉత్సవాన్ని జమ్మికుంట ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేదర్ గురుస్వామి, ఆయన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, సహాయ అర్చకులు ప్రేమ్ మిశ్ర మాలలు ధరించిన గురుస్వాములు ముప్కె వీరరాజు గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్రప్రసాద్ గురుస్వాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాపడిపూజోత్సవ కార్యక్రమానికి...

2లో..





## నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్



- సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ప్రయోగ పరీక్షలు
- క్యూఆర్ కోడ్‌తో జిల్లా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల బండిల్స్
- లీకైతే గుర్తించేలా చర్యలు
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు మాత్రమే సీసీ కెమెరాల నీడలో పకడ్బందీగా నిర్వహించేవారు. ప్రశ్న పత్రాలను కెమెరాల సమక్షంలో ఓపెన్ చేసేవారు. ఈ విద్యా సంవత్సరం ప్రయోగ పరీక్షలు కూడా నిఘా నీడలో నిర్వహించేలా ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. ప్రాక్టికల్ పరీక్షల్లో ఇష్టానుసారంగా మార్కులు వేసుకోవడం జరుగుతుందని గుర్తించిన ఇంటర్ ఉన్నత అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులతో ప్రాక్టికల్స్ చేయించకుండానే వచ్చిన అబ్జర్వర్ తో కుమ్మక్కై ఎక్కువ మార్కులు వేయించుకున్నట్లు ఇంటర్ విద్యాశాఖ అధికారులు గుర్తించిన నేపథ్యంలో సీసీ కెమెరాలు నీడలో పరీక్షలు నిర్వహించేందుకు నిర్ణయించారు.

## తప్పుల తడకగా ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్


2లో..

- ఇష్టారాజ్యంగా నమోదు చేసిన సిబ్బంది
- పర్యవేక్షణ లేకపోవడమే కారణం - లబోదిబోమంటున్న బాధితులు



ముత్తారం, ప్రభాతవార్త: దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేని చందంగా తయారయ్యింది ముత్తారం మండలంలోని ప్రజాపాలన దరఖాస్తుదారుల పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, చేయూత పథకం అమలు కోసం ప్రజల నుంచి ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరించింది.

## కలెక్టర్‌కు యూనిసెఫ్ ప్రశంస




కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని యూనిసెఫ్ ప్రశంసిస్తూ, లేఖను శుక్రవారం యూనిసెఫ్ రాష్ట్ర వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్ అందజేశారు.

## రాజన్న గోవులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మొదటి పేజీ తురువాయి..

వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా చేశారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణ, అక్కడ చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోశాలలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సివిల్ పనులను నిర్దేశిత గడువులోగా చేయాలని సూచించారు. గోవుల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. దాణా, ఇతర విషయాల్లో జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఇక్కడ జిల్లా పశు సంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.





ప్రజా పాలన దరఖాస్తు రశీదు

శ్రీ / శ్రీమతి: ________ తండ్రి / భర్త పేరు: ________ గారి నుండి

దరఖాస్తు సంఖ్య: 226

మహాలక్ష్మి పథకం: ☐ రైతు భరోసా పథకం: ✓ ఇందిరమ్మ ఇండ్లు పథకం: ✓

గృహ జ్యోతి పథకం: ✓ చేయూత పథకం: ✓ కొరకు సమర్పించిన దరఖాస్తును స్వీకరించడమైనది

గ్రామం / మున్సిపాలిటీ:

వార్డు నెం.: 3

మండలం:

జిల్లా:

తేదీ: 30/12/23

అధికారి సంతకం:

పేరు:

హోదా:

ముద్ర:

ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం!

# ఘనంగా మహాపడిపూజ ఉత్సవం





మొదటి పేజీ తురువాయి..

జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ వ్యాపారులు బచ్చు వీరలింగం, బచ్చు భాస ్కర్, ముక్క శివకుమార్, దొనకొండ మల్లారెడ్డి, కంభంపాటి సాగర్, ముక్క నారయణ, రావికంటి బాబయ్య, శివనాథుని కిషన్, అయిత యుగేందర్, జుగురు సదానందం, ప్రముఖ పట్టణ వ్యాపారులు సతీసమేతంగా మహాపడిపూజకు దాతలుగా నిలిచి, వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య ప్రత్యేక పూజలతో పాటు, శ్రీ అయ్యప్ప స్వామికి అష్టదశ అభిషేకాలు, పూలభిషేకాలు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన ఈ ప్రముఖ వ్యాపారులు ఇక్కడ ముక్కోటి దేవతలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న జమ్మికుంట పట్టణంలో ప్రతి ఆలయంలో జరిగే ఉత్స వాలకు, వార్షికోత్స వాలకు ప్రత్యేక పర్వదినాలలో ఆలయాల దీప, దూపల మనుగడకు వారు అందిస్తున్న సహాకారం గత 80 సంవత్స రాలుగా అంత ఇంత కాదని చెప్పక తప్పదు. 1962వ సంవత్స రంలోనే అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య, జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్యులు లోక కళ్యాణార్థం నిర్వహించిన ఒక వెయ్యి ఒక వంద ఎనిమిది హోమగుండాలు ఏర్పాటు చేసి, మహాచండీయాగాన్ని 21రోజుల పాటు నిర్వహించిన అధ్యాత్మిక ఘన చరిత్ర కల్గిన జమ్మికుంట పట్టణం, నాటి నుండి నేటి వరకు ఈ వ్యాపార కేంద్రం ముక్కోటి దేవతల ఆశీస్సులతో ఇంతింతై



వటుడింతై అనట్లుగా, జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలు అన్నపూర్ణగా వెలిగిపోతున్నాయి. మొదటి సారిగా తొమ్మిది మంది ప్రముఖ వ్యాపారులు సతీసమేతంగా, అందరు ఒకచోట అయ్యప్ప స్వామి ఆలయంలో మహాపడిపూజ నిర్వహించడం పట్టణంలో అద్యాత్మికత శోభ మరింత విరాజిల్లింది. ప్రత్యేక పూజల అనంతరం రాత్రి 12గంటలకు పడిపూజ దాతలచేత ఆలయ కమిటీ అధ్యక్షులు, బ్రాహ్మణులు పదునెట్టంబడికి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి, పడి ముట్టింపజేసారు. ఈ ఆలయంలో స్వచ్ఛందంగా ప్రతి యేట వివిధ విభాగాలలో ముందుకు వచ్చి, సేవలు చేస్తున్న భక్తులకు దీక్షలలో ఉన్న అయ్యప్ప స్వాములకు ఆలయంలో శాలువాలు కప్పి, మెమెంటో అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. గాన గాందర్వుడుగా పేరు గాంచిన ఆలయ అస్తన గాయకుడు సదాచారి బృందంచే, అయ్యప్ప స్వామి భక్తిగీతాలు ఎంతగానో అలరించాయి. పట్టణానికి చెందిన నిమ్మల నాగలక్ష్మి-సతీష్‌కుమార్‌ల కుమార్తె, 5వ తరగతి చదువుతున్న నిమ్మల ఆశ్వజ చిన్న నాటి నుండి సంగీత నృత్యంలో ఎంతో ప్రావిణ్యత పొంది శ్రీరాముని జన్మస్థలం అయోధ్య, ఢిల్లీ, అమరావతి, హైద్రాబాద్, స్వర్ణగిరి ప్రముఖ క్షేత్రాలలో తన నృత్య ప్రతిభ కనబర్చి మన్నలను పొందారు. గురువారం రాత్రి మండల మహాపడిపూజ కార్యక్రమంలో.,. ఇరుముడి కట్టు.. శబరమలక్కు.. అన్న పాటపై అశ్వజ చేసిన కేరళ సాంప్రదాయ కథక్ నృత్యానికి భక్తులు పరవశించిపోయారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్ర ప్రసాద్ గురుస్వామి, చిన్నారి అశ్వజకు శాలువా కప్పి, మెమెంటో అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గంలోని గురుస్వాములు దండె ఎల్లారెడ్డి గురుస్వామి, సామాల ప్రతాప్‌రెడ్డి గురుస్వామి, మామిడాల మనోహర్‌గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, మధు గురుస్వామి, మురళి గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, ఒగ్గ రమేష్ గురుస్వామి, ఒల్లాల దామోదర్ గురుస్వామి, చిని ్నంటి వెంకట్ రెడ్డి గురుస్వామి, ఒడాల శ్రీధర్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామిలతో పాటు వందలాది మంది అయ్యప్ప స్వాములు, సివిల్ భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు ఆడిన పేటతుల్లి ఆట ఆబాల గోపాలాన్ని సృష్టించింది.

## తప్పుల తడకగా ప్రజా పాలన

# దరఖాస్తుల ఆన్‌లైన్

మొదటి పేజీ తురువాయి..

ఈ క్రమంలో ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించేందుకు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టింది. అయితే మండలంలో తప్పులతడకగా ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ జరిగిందని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులతో లబ్ధిదారుల ఇండ్లను సర్వే చేస్తున్న సదరు లబ్ధిదారులు ఆన్‌లైన్ యాప్‌లో తమపేర్లు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారుని ప్రజా పాలన దరఖాస్తులో ఒక నెంబర్ ఉండగా, ఆన్‌లైన్‌లో మరొక నెంబర్ ఉండటంతో తప్పులు దొరినట్లు లబ్ధిదారులు గుర్తించారు. ప్రైవేట్ వ్యక్తులతో దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టగా వారు ఇష్టారాజ్యంగా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం కారణంగానే తప్పులు దొర్లాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా గృహ జ్యోతి, మహాలక్ష్మి, విద్యుత్ సబ్సిడీ, గ్యాస్ సబ్సి డీ వంటి వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తంచేయకపోవడం వల్ల చాలా మంది లబ్ధిదారులకు అన్యాయం జరిగినట్లు బాధితులు వాపోతున్నారు. తప్పులు దొర్లడంపై అధికారుల కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన కనీసం పట్టించుకోవడం లేదని, దీంతో తమకు ప్రభుత్వం నుంచి పథకాలు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక ం చేశారు. తమకు ప్రభుత్వ నుంచి వచ్చే పథకాలు అందేలా దొర్లిన తప్పులను సవరించాలని ప్రభుత్వానికి పలువురు బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**దరఖాస్తు నెంబర్‌ను తప్పుగా ఆన్‌లైన్ చేశారు**

**- అక్కల స్వామి, ఖమ్మంపల్లి**

ప్రజా పాలన కింద నేను చేసుకున్న దరఖాస్తు నెంబర్‌ను ఆన్‌లైన్‌లో తప్పుగా నమోదు చేశారు. నా దరఖాస్తు సంఖ్య 226 ఉండగా, 227గా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. నాది నిరుపేద కుటుంబం. నాకు నిలువ నీడ కూడా లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్న. ఎన్ని సార్లు ఎంపిడిఓ కార్యాలయంలో విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదు. ఆన్‌లైన్‌లో తప్పుగా నమోదు చేయడంతో నాకు ప్రభుత్వ పథకం ద్వారా ఇందిరమ్మ ఇళ్లు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తప్పును సవరించాలి.



# నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్

మొదటి పేజీ తురువాయి..

ముఖ్యంగా ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులతో ప్రాక్టికల్స్ చేయించకుండానే వచ్చిన అబ్జర్వర్ తో కుమ్మకై ఎక్కువ మార్కులు వేయించుకున్నట్లు ఇంటర్ విద్యాశాఖ అధికారులు గుర్తించిన నేపథ్యంలో సీసీ కెమెరాలు నీడలో పరీక్షలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇంటర్ విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రాక్టికల్ మార్కులు కూడా ఉపయోగపడుతున్న నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టం చేస్తున్నారు. ఈసారి ప్రయోగశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి మార్కులు వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు టైం టేబుల్ ప్రకటించారు. మార్చి 5 నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం కూడా ఒక్కొక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రాక్టికల్ మెటీరియల్ కొనుగోలుకు 25వేల రూపాయలు మంజూరు చేసింది. పరికరాలు లేక విద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్న నేపద్యంలో ప్రభుత్వము నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. విద్యార్థులతో ప్రాక్టికల్స్ ప్రయోగశాలలో మంచిగా చేయించి ప్రయోగ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలన్నదే ప్రభుత్వము అధికారుల లక్ష్యం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేటు జూనియర్ కళాశాలలు కూడా ఉన్నాయి. అన్ని కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు నీడలో జరగనున్నాయి. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. వీటిని ప్రశ్న పత్రాలు తెరిచే గదుల్లో, కారిడార్, కళాశాల భవనాల చుట్టుపక్కల ఏర్పాటు చేస్తారు. ప్రశ్నాపత్రాలు వర్షానికి తడవకుండా ఈసారి బండిల్సును లో డెన్సిటీ పాలిథిన్ బ్యాగుల్లో పంపనున్నారు. సదరు బండిల్స్ మధ్యలో తెరిచిన తిరిగి అతకవు. ప్రశ్నాపత్రాలపై క్యూఆర్ కోడ్ తో పాటు సీరియల్ నెంబర్ ముద్రిస్తారు. ఏ పరీక్షా కేంద్రం నుండి ప్రశ్నాపత్రం లీక్ అయిందో సదరు సీరియల్ నెంబర్ ఆధారంగా వెంటనే గుర్తించే అవకాశం ఉంది. క్యూఆర్ కోడ్ లో వివరాలు పూర్తిగా పేర్కొంటారు. ఇది ఇలా ఉండగా ప్రయోగ పరీక్షలకు వారం రోజులు ముందుగా విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేసేవారు. ఈసారి నెల రోజులు ముందుగానే హాల్ టికెట్లు ఇవ్వనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. పరీక్షల సమయంలో సమస్యలు ఏర్పడితే విద్యార్థులు ఫోన్లు చేసేందుకు హాల్ టికెట్లపై హైదరాబాద్ ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఉండే పరీక్షల కంట్రోలర్ తో పాటు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాశాఖ అధికారుల ఫోన్ నెంబర్లు ముద్రిస్తారు. దీంతో విద్యార్థులు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. వచ్చే విద్యా సంవత్సరం నుండి నూతన విద్యా విధానం అమలు కానుంది. ఈ క్రమంలో ఇంటర్ బోర్డు కొనసాగుతుంది. ప్రాక్టికల్ పరీక్షలకు మరో నెల రోజుల వ్యవధి ఉన్నందున లెక్చరర్స్ విద్యార్థులతో ప్రయోగాలు చేయించి పరీక్షలకు సిద్ధం చేయటం మంచిదని పలువురు పేర్కొంటున్నారు. దొడ్డి దారిలో వెళ్లి మార్కులు పొందే బదులు ఇప్పటినుంచే విద్యార్థులకు ప్రయోగాల పట్ల అవగాహన పెంపొందించి పరీక్షలకు సిద్ధం చేస్తే మంచి మార్కులు పొందవచ్చు. ఇంగ్లీష్ తోపాటు భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం సబ్జెక్టులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ విద్యా సంవత్సరం ప్రయోగ పరీక్షలతో పాటు థియరీ పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘనంగా నివాళులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ శుక్రవారం వేములవాడ పట్టణం మహంకాళి గుడి (బ్రిడ్జి) దగ్గర మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రుల శాఖ సలహా దారుగా, ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా, ఆర్బిఐ గవర్నర్ వివిధ హోదాలలో పనిచేసిన మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, దేశానికి తీరని లోటు అని అన్నారు. 1991 నుండి 2004లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని తన నైపుణ్యం, పనితీరుతో గట్టెక్కించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బింగి మహేష్, కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, డైరెక్టర్ సాబీర్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, అన్నారం శ్రీనివాస్, పీర్ మహ్మద్, కొక్కుల బాలకృష్ణ, అబ్దుల్ రజాక్, ముప్పిడి శ్రీధర్, పుల్కం రాజు, కోయల్ కార్ మస్తాన్, నాగుల మహేష్, దూలం భూమేష్, ఇన్నారం సాగర్, కుతాడి రాజేశం, వలి, ఆడగట్ల అనిత, ఎలబజిత్, పోతుగంటి వెంకన్న, తిరుపతి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడికి పాఠశాల స్నేహితులు ఆర్థిక సహాయం అందజేత

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలానికి చెందిన స్నేహితుల బృందం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై రెండు కాళ్ళు విరిగిన తమ స్నేహితుడు చల్లూరి నాగరాజుకు హృదయ పూర్వకంగా ఆర్థిక సహాయం అందించారు. ఈ ప్రమాదంలో కమలాపూర్ మండలానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. అతనితో పాటు అదే పాఠశాలలో చదువుకున్న అతని 2006 - 07 వ బ్యాచ్ కు చెందిన పదవ తరగతి స్నేహితులు తన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి తన వైద్య ఖర్చుల నిమిత్తం స్నేహితులందరూ కలిసి అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. నాగరాజు స్నేహితులు రాజేష్, తిరుపతి మాట్లాడుతూ.... నాగరాజుతో కలిసి ఒకే స్కూల్‌లో చదివామని, నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన అతడు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకుని రూ. 21,600 చెక్కును నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్, సతీష్, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

- గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు జడల రమేష్ కుటుంబానికి కమలాపూర్ మండ ల పద్మశాలి సంఘం



ఆర్థికసాయం అందించింది. పద్మశాలి సంఘం అండగా నిలిచి శుక్రవారం తన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా రూ. 5,000 అందించింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కమలాపూర్ సంఘం సభ్యులు పోరండ్ల రమేష్, మెండు రమేష్, వావిలాల మురళి, చేనుమల్ల శ్రీకాంత్, నరసింహస్వామి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# మహిళా రైతుపై దాడి

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికకి చెందిన మహిళా రైతు తన పొలంలో వరి నాల్లు వేస్తుండగా అదే గ్రామానికి చెందిన ఇరువురు దాడి చేశారని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... నిజామాబాద్‌కు చెందిన నోముల అనూషకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఈ పొలంలో శుక్రవారం ఉదయం ఓ కూలిని తీసుకొని నాట్లు వేసేందుకు వెళ్లగా అదే గ్రామానికి చెందిన నోముల భాగ్యలక్ష్మి, ఆమె కుమారుడు నోముల రవి తేజ కలిసి ఈ పొలం మాదంటూ దాడి చేశారని, బురదలో తొక్కే ప్రయత్నం చేసి పుస్తెల తాడు తెంపేశారని, పోలీసులకు ఫోన్ చేద్దామని ఫోన్ తీయగా, ఫోన్ లాక్కొని బురదలో పడేశారని, తన వస్త్రాలను చింపి దాడి చేశారని బాధితురాలు కొనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కడుపునొప్పి భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన సుందరయ్య(65) అను వ్యక్తి గత కొంతకాలంగా విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతూ తీవ్ర మనస్థాపానికి గురై శుక్రవారం తన ఇంట్లోనే ఉరి వేసుకోని మరణించాడు. భార్య కాంతమ్మ ఫిర్యాదు మేరకు బోయినిపల్లి ఎస్ఐ పృధ్విధర్ గౌడ్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

ఒదెల ప్రభాతవార్త:



ఎవరు లేని సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లుదగ్ధమైన సంఘటన ఓదెల మం డలం లోని పొత్కపల్లి గ్రామంలో కూలి పనికి వెళ్లిన శనిగరపు కుమారు కుటుం బీకులు ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఇంటిలోని ్రౖ కూలర్ టేబుల్ ఫర్నిచర్ బట్టలు మొత్తం కాళి బూడిదైనాయని సుమారు 2 లక్షల వరకు నష్టం జరిగిందని శనగరపు దేవిక ఆవేదన వ్యక్తం చేశారు నిరుపేద అయిన కుమార్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బీజేపీ నాయకులు శనిగరపు రమేష్ ప్రభుత్వాన్ని కోరారు

# భర్త ఇంటి ముందు భార్య బైటాయింపు

## -నాకు న్యాయం జరిగే వరకూ ఇక్కడే ఉంటా

ప్రభాతవార్త ఎలిగేడు:



అగ్నిసాక్షిగా తాళి కట్టిన భర్త నాలుగేళ్లు కాపురం చేసిన తర్వాత నన్ను వద్దంటున్నాడని ఎలిగేడు మండల కేంద్రంలో సౌజన్య తన భర్త గుర్రం విష్ణుప్రసాద్ అలియాస్ దేవేందర్ ఇంటి ముందు బైఠాయించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటుంది బాధితురాలు కథనం ప్రకారం బసంత నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామానికి చెందిన సౌజన్యతో ఎలిగేడు గ్రామానికి చెందిన దేవేందర్ కు నాలుగేళ్ల క్రితం వివాహమైంది తనకు ఇంతకుముందే పెళ్లయి మొదటి భార్యతో కోర్టులు కేసు నడుస్తుందని నాకు పెళ్లి అయిన తర్వాత తెలిసిందన్నారు తన భర్త తనను కొట్టడం నువ్వు పేద దానివి ఏం చేసినా దిక్కు ఎవరు అని తిడుతూ ఐదు లక్షలు ఇస్తా వెళ్లిపో అని నన్ను మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది ఈ వేధింపులు భరించలేక నాలుగు నెలల క్రితం తల్లి గారి ఇంటికి కన్నాలకు పోయి ఉంటున్నానని శుక్రవారం తన తల్లితో సహా మహిళల మద్దతుతో తన భర్త విష్ణు ప్రసాద్ ఇంటి ముందు బైఠాయించింది తనకు న్యాయం జరిగే వరకూ ఇక్కడే ఉంటానని సౌజన్య తెలిపారు విషయం తెలుసుకున్న జూలపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

# పురుషుల బాక్సింగ్‌జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :

భటిండాలోని గురుకాశి యూనివర్సిటీలో జరుగు అల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ (పురుషుల) టోర్నమెంట్‌లో పాల్గొను విశ్వవిద్యాలయ టీంను ఎంపిక చేసినట్టు విశ్వవిద్యాలయ క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా క్రీడాకారులకు ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి రిజిస్టార్ ఆచార్య పి మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఐదు ఆవులు మృతి

## -గంగాపురి సమీపంలో జరిగిన సంఘటన

## -అందర్నీ కంటతడి పెట్టించిన సంఘటన

మంథని ప్రభాతవార్త:



ప్రత్యేక్ష దైవంగా పూజించపడే గోవుల సంరక్షణ విషయంలో ఇటు యజమానులు అటు ప్రభుత్వాలు నిర్లక్షంగా వ్యవహారిస్తుండడం గోవుల పాలిట శాపంగా మారింది. గురువారం ఉదయం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఐదు ఆవులు మృతి చెందిన సంఘటన చూసిన వారందరికీ కంటతడి పెట్టించింది. హృదయాన్ని కలిసి వేసే ఈ సంఘటనకు గో యజమానులు, మున్సిపల్ పాలకులు, వాహనదారుడు ముగ్గురుని బాధ్యులుగా "తలా పాపం తిల పిరికేడు" అన్న చందంగా ప్రజలు భావిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అయ్యో పాపం అనే వారే తప్పితే కఠిన చర్యలు తీసుకోవడంలో సంబంధిత శాఖలు ముందుకు వెళ్లకపోవడం గో యజమానుల ఆగడాలకు ఊతమిచ్చినట్లు అవుతుంది. సమీప ప్రాంతంలోని సీసీ కెమెరాలు పరిశీలించి ఈ ప్రమాదానికి కారణమైన వాహనదారున్ని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు మరొక్కసారి జరగకుండా ముఖ్యంగా మున్సిపల్ పాలకులు అధికారులు నితిష్టమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

## -సెలవులకు అమ్మమ్మ ఇంటికి వచ్చి మృత్యువాత పడ్డ బాలుడు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

డిసెంబర్ 27 రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోనీ శాత్రాజుపల్లి లో సైకిల్ పై వెళ్తున్న ఓ బాలుడి నీ లారీ ఢీకొట్టడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడిని ఢీ కొట్టి ఆపకుండా లారీ డ్రైవర్ వెళ్లడంతో గ్రామస్తులు వెంబడించి వట్టెంల గ్రామంలో లారీనీ, డ్రైవర్ ను పట్టుకున్నారు.చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన బాలుడు సాత్రిక్(12) పాఠశాలలకు వలస సెలవులు రావడంతో అమ్మమ్మ ఊరు శత్రాజుపల్లి కి వచ్చాడు. కాగా శుక్రవారం ఉదయం ఇంటికి దగ్గరలో రోడ్డు పై సైకిల్ పై వెళ్తుండగా వేములవాడ నుండి వస్తున్న లారీ ఢీకొట్టింది. అయితే ప్రమాదం చేసిన లారీ డ్రైవర్ లారీ ఆపకుండా వేగంగా వెళ్లిపోయాడు దీని గమనించిన గ్రామస్తులు లారీని వెంబడించి వట్టెంల సమీపంలో పట్టుకొని పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలాన్ని వేములవాడ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే పాఠశాలకు రావడంతో అమ్మమ్మ ఇంటికి వచ్చి బాలుడు మృత్యువాత పడడంతో బాలుడి కుటుంబ సభ్యులు కన్నీరుగా మున్నీరుగా రోదిస్తున్నారు

# దొంగతనానికి యత్నించిన యువకుడిని పట్టుకున్న గ్రామస్తులు

చందుర్తి డిసెంబర్27, ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో పెరుక లస్మయ్య ఇంటి కిటికీని తవ్వి దొంగత నానికి యత్నించిన మెదక్ జిల్లా కేంద్రంలోని అజం పూర్ గల్లీకి చెందిన ఓల్లపు గణేష్ అనే యువ కుడిని గ్రామస్తులు శుక్ర వారం పట్టుకొని పోలీసులకు అప్పగించారు. గ్రామస్తుల పోలీసుల కథనం ప్రకారం గ్రామంలో ప్లాస్టిక్,ఇనుప వస్తువులు సేకరించే కుటుంబానికి చెందిన వ్యక్తులు గ్రామంలో ప్లాస్టిక్ సామాగ్రిని వీధులలో సేకరిస్తున్నారు. వీరిలో గణేష్ అనే యువకుడు లక్ష్మయ్య ఇంటి కిటికీని తవ్వి తీసుకెళ్లేందుకు యత్నించగా, గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు యువకుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్సై అంజయ్య తెలిపారు.

# అద్యంతం.. అమోఘం... శ్రీహరిహర పుత్రుని పడిపూజ మహోత్సవం

**-కనుల పండువగా శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ**

**-స్వామియే శరణం అయ్యప్ప అంటూ మారుమ్రోగిన ఆలయం**

**-వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

కోరుట్ల, ప్రభాతవార్త







స్వామి శరణం, అయ్యప్ప శరణం, భగవాన్ శరణం, భగవతీ శరణం, దేవన్ శరణం, దేవీశరణం, శక్తన్‌శరణం, శక్తి శరణంస్వామియే అయ్యాప్పో.. అయ్యాప్పో స్వామియే అంటూ భక్తుల స్మరణతో శ్రీఅయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అధ్యంతం ఆమోఘంగా సాగింది. కేరళలోని శబరిమలలో నిర్వహించే మండలపూజలో భాగంగా పట్టణంలోని శ్రీ అయ్యప్ప, జ్ఞాన సరస్వతి, శనైశ్చర ఆలయంలో హరిహరసుతుని పడిపూజ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు పాలెపు రామకృష్ణశర్మ వైదిక నిరా ్వహణలో గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు అందంగా అలంకరించి, వారికి పంచామృతాభిషేకాలు, పుష్పార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టాదశ కళశాభిషేకం చేపట్టారు. మహా పడిపూజలో భాగంగా ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ చేతుల మీదుగా దివ్యపదునెట్టంబడి పూజ నిర్వహించారు. ఈ మహా జాతర వేడుకల్లో పట్టణంతో పాటూ పరిసర గ్రామాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొనగా, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో ఆలయమంతా మారుమ్రోగి పోయింది. స్వామివారిని రథంపై అలంకరించి ఆలయం చుట్టూ రథోత్సవం నిర్వహించి, మహిషిని సంహరించారు. ఈ వేడుకల్లో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు పాల్గొని పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి జాతర తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ వేడుకలో ్ల స్వామి వారికి శ్రీవేంకటేశ్వరాలయం, శ్రీఅష్టలక్ష్మి ఆలయం, శ్రీమహదేవస్వామి ఆలయాలతో పాటూ శభరీష సేవాసమితి, క ంఠేశ్వరసేవా సమితి, హరిహరపుత్ర నిలయం సభ్యులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డీఎస్పీ రాములు పర్యవేక్షణలో కోరుట్ల ఎస్సై శ్రీకాంత్, మేడిపల్లిఎస్సై శ్యామ్‌రాజ్, కథలాపూర్ ఎస్సై నవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అడ్‌హక్ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేయడమే సిఐటియు లక్ష్యం

**- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కా ర్మికుల సమ స్యలపై నిత్యం పోరాటం చేయ డమే సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ లక్ష్యమని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గని ఫిట్ కార్యదర్శి దాసరి సురేష్ అధ్యక్షతన శుక్రవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి చరిత్రలో పోరాటం చేయకుండా ఏ హక్కు రాలేదని, పోరాటం తోటే అనేక హక్కులు సాధించబడ్డాయని, ఈ రోజు కొంత మంది చేస్తున్న గ్లోబల్ ప్రచారం పోరాట చరిత్రకు విరుద్ధంగా ఉందని అన్నారు. మేం పోరాడితేనే హక్కులు వచ్చాయని చెబుతున్న గుర్తింపు సంఘం నాయకులు ఎన్నికల సందర్భంగా మెనిఫెస్టోలో పెట్టిన కార్మికుల సొంతింటి పథకం అమలుపై ఎందుక పోరాటం చేయడం లేదని విమర్శించారు. సిఐటియు పోరాటం చేస్తే వస్తుందా అని చెప్తున్న గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఎన్నికల సమయంలోమేము గెలిస్తే సొంతింటి పథకం అమలు చేసాతమని కార్మికులకు చెప్పిన విషయం నిజం కాదా అంటే కార్మిక సమస్యలపై మీకు పట్టింపు లేదా, రాజకీయ నాయకుల లెక్క ఓట్ల రాజకీయం చేయడమే విధానామా అని హెచ్చరించారు. సింగరేణి కార్మికులకు సొంతిల్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. అనంతరం గని మెనేజర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు మేదరి సారయ్య, ఆరెపల్లి రాజమౌళి, మండే శ్రీనివాస్, తోట నరహరి రావు, సిహెచ్.వేణుగోపాల రెడ్డి, ఎ.శంకరన్న,దాసరి సురేష్, ఈదుల సాగర్, పెద్దపల్లి శశికిరణ్, శ్రావణ్ కుమార్, నీలి రాజయ్య, జనార్ధన్, ప్రవీణ్ కుమార్, జి.జనార్ధన్ రెడ్డి, కొమురయ్య, సందీప్, రామకృష్ణ రెడ్డి, నగేష్, బి.రాజు తదితరులున్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ముందు జిపి కార్మికుల సమ్మె

ప్రభాతవార్త ఎలిగేడు:



జిపి ఉద్యోగ కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని శుక్రవారం జిపి కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేపట్టి నిరసన తెలిపారు ఈ నెల 27 28 తేదీలలో జిపి కార్మికులు టోకెన్ సమ్మె చేపట్టమన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం ప్రకటించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిపి కార్మికుల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయకులు లచ్చయ్య దేవయ్య నారాయణ సత్యనారాయణ శ్రీనివాస్ నరసయ్య కొండయ్య తో పాటు కార్మికులు పాల్గొన్నారు


## ఎస్సై రమేష్ ను సన్మానించిన బిజెపి నాయకులు

ఓదెల ప్రభాతవార్త:



బదిలీపై నూతనంగా వచ్చిన పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సన్మానం చేసిన బీజేపీ నాయకులు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, బిజెపి నాయకులు తీర్తాల కుమారస్వామి, ఆది సతీష్, చర్లపల్లి రాజుగౌడ్ అనిల్ రావు, తూడి రాజేందర్, భూషణ వేణి సత్యనారాయణ, మేడుదుల రాజకుమార్, శనిగరపు రవీందర్, జింకిరి సంపత్, సధన్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## అయ్యప్ప స్వామి కృప ప్రజలందరిపై ఉండాలి

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**- ఓడేడులో ఘనంగా అయ్యప్పస్వామి మహాపడి పూజ**

ముత్తారం, ప్రభాతవార్త.



అయ్యప్ప స్వామి కృపతో మంథని నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుబిక్షంగా ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఓడేడు గ్రామంలో శ్రీపతి ఉమ జగన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మండల సర్పంచ్ మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సర్పంచ్ ఇల్లెందుల అశోక్, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులున్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం బాధాకరం

ముత్తారం, ప్రభాతవార్త.



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం బాధాకరం, వారు లేని లోటు తీర్చలేదని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మన్మోహన్‌సింగ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి శుక్రవారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దొడ్డ బాలాజీ మాట్లాడుతూ దేశానికి ఆర్థిక శాఖ మంత్రిగా కొనసాగిన మన్మోహన్‌సింగ్ దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని నిలబెట్టారని అన్నారు. అంతేగాకుండా ప్రధానిగా పని చేసి ఆర్‌టిఐ చట్టాన్ని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఉపాధి హామీ పనులను తీసుకొని ఘనత మనో ్మహన్ సింగ్‌కే దక్కుతుందని అన్నారు. మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి ఎంతో లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, సీనియర్ నాయకులు చెలుకల జితేందర్ యాదవ్, లక్కంప్రభాకర్, ఆకోజు అశోక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, యూత్ నాయకులు అమ్ము ప్రశాంత్ తదితరులున్నారు.

## వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణపై వాట్సుప్, ఫేస్ బుక్, సోషల్ మీడియా ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంచిర్యాల నివాసి, టిబిజికెఎస్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లఓ ఎస్ఐ భూమేష్‌కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను అకారణంగా సోషల్ మీడియా వేదికగా ఆయన పరువు, ప్రతిష్టకు భంగం వాటిల్లేలా రవీందర రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని,

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు . జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్ పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రిగా, ఆధునిక మరియు ప్రగతిశీల భారతకు పునాది వేసిన మైలురాయి లాంటి ఎల్‌పీజీ ( లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) సంస్కరణలను ఆయన ప్రవేశపెట్టారనీ పీవీ, మన్మోహన్ ద్వయం దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడిందన్నారు. స్థిరత్వాన్ని పునరుద్ధరించారు. వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయను. యూపీఏ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ ఆర్ఈజీఏ), సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ), విద్యా హక్కు వంటి మైలురాయి కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. ఇది మిలియన్ల మంది జీవితాలను తాకిందన్నారు. ఆయన మేధస్సు, చిత్తశుద్ధి, ప్రజా సేవ పట్ల అంకితభావం దేశాభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేసిన నాయకుడిగా ఆయనను నిలబెట్టాయనీ. మన్మోహన్ సింగ్ పనితనం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని మున్సిపల్ చైర్పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం గారు,రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మరియు కౌన్సిలర్లు బాలే లత శంకర్,శ్రీలత రామ్మోహన్ రావు ,దాసరి లావణ్య ప్రవీణ్,కూతురు పద్మ శేఖర్,బద్దం లత జగన్,పద్మావతి పవన్, క్యాదాసు నవీన్, నాయకులు వీరబత్తిని శ్రీనివాస్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,రామకృష్ణ రెడ్డి,రంగు మహేష్, చిట్ల మనోహర్, ,తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘనంగా నివాళులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



భారతదేశ మాజీ ప్రధాని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ సింగ్ 2004 నుండి 2014 వరకు పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ 1 యూపీఏ 2 ప్రభుత్వా లను నడిపించారని, 13వ ప్రధానిగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్ దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో ఒకరిగా పేరుపొందారని దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని దేశం గొప్ప వ్యక్తిని కోల్పోయిందని ఆయన అకాల మరణానికి చింతిస్తూ కొడిమ్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ గోగురి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, స్వామి, గడ్డం సంజీవరెడ్డి, బండి లక్ష్మీరాజం, పిడుగు లక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, దాసరి లక్ష్మణ్, లింగమూర్తి, గుర్రం నర్సయ్య గౌడ్, కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ కోలపురం రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మాల్యాల రాకేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాసభలు 23,24,25 తేదీలలో సిద్దిపేట లో నిర్వహించుకోవడం జరిగింది.ఈ యొక్క రాష్ట్ర మహాసభలలో అనేక రకాల విద్యారంగ మరియు సామాజిక సమస్యల పైన అనేక తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం 202425 కి సంబంధించిన ఏబీవీపీ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి గారు ప్రకటించడం జరిగింది. ఈ యొక్క నూతన కార్యవర్గం లో జగిత్యాల జిల్లా మల్యాల కి చెందిన మల్యాల రాకేష్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా ఎన్నికవడం జరిగింది,గతంలో రాకేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ గా, శ్రీశ్రీ జోనల్ ఇంచార్జ్ గా, కరీనగర్ నగర కార్యదర్శి గా,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా, కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ గా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాల్యాల రాకేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి రాష్ట్ర శాఖలో స్థానం కల్పించి రెండవ సారి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా ఎన్నుకున్న రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలియజేసారు.అలాగే అనునిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అని అన్నారు రాకేష్ ఎన్నిక పట్ల కరీంనగర్ విభాగ్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు

## మాజీ ప్రధానికి ఘన నివాళి అర్పించిన మాజీ మంత్రివర్యులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

మాజీ ప్రధాని "మన్మోహన్ సింగ్" మృతి చెందగా ఈ విషయం తెలిసిన మాజీ మంత్రివర్యులు జి.రాజేశం గౌడ్ వారికి సంతాపం తెలపడంతో పాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. అనంతరం మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" గారు మాజీ ప్రధాని "మన్మోహన్ సింగ్" గారి హయాంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని "పీ.వీ.నరసింహా రావు" క్యాబినెట్లో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసి దేశాన్ని ఆర్థిక వ్యవస్థలో ముందు నడిపారని మాజీ మంత్రివర్యులు "జి రాజేశం గౌడ్" గుర్తు చేయడం జరిగింది

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి రాజేశం గౌడ్ కుటుంబ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రివర్యులు గోడిసేలా శ్యామల రాజేశం గౌడ్ కుటుంబం సమేతంగా శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం లో శ్రీ గోడిసెల శ్యామల రాజేశం గౌడ్ వారి కూతురు అల్లుడు హరిత క్రాంతి గౌడ్ మరియు మనుమడు మనుమరాలు సమైరా ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయ అర్చకులు వారందరికీ ఆశీర్వచనలు అందించారు.

## కౌన్సిలర్ జగదీష్ తండ్రిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ బొడ్ల జగదీష్ నాన్న హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్ లో ఉండగా శుక్రవారం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంట నాయకులు సుమన్ రావు ఉన్నారు.



# జగిత్యాల వార్త

## కెజిబివి పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదు ఉత్తర్వులు వెంటనే రద్దు పరుచాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి డిమాండ్ల సాధన కు గడిచిన 17 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింపజేయడానికి, చర్చలు జరిపి పరిష్కరించాల్సిందిపోయి, ప్రభుత్వ ఉపాధ్యాయులతో సర్దుబాటు పేరుతో ఉద్యమాన్ని నీరుగార్చాలని చేసే ప్రయత్నం సరికాదని జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు కొక్కుల రాంచంద్రం,ఎడ్ల గోవర్ధన్ లు అన్నారు.ఈ నిర్ణయాన్ని టీపీటీఎఫ్ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లాశాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొక్కుల రాంచంద్రం, ఎడ్ల గోవర్ధన్ లు అన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

దేశం గొప్ప ఆర్థిక వేత్త ను కోల్పోయిందని జగిత్యాల బార్ అసోషియేషన్ సభ్యులు అన్నారు శుక్రవారం ఆయన మృతికి సంఘీభావంగా రెండు నిమిషాల మౌనం పాటించారు ఈ కార్యక్రమం లో బార్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సీనియర్ న్యాయవాదులు దామోదర్ రావు, మహేందర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ అధికార ప్రతినిధిగా బైరి మల్లేశం

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలం లో నీ పోతారం గ్రామానికి చెందిన బైరి మల్లేశం ను అఖిల భారత యాదవ మహాసభ అధికార ప్రతినిధి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులు పల్మార్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు సమావేశంలో న పోతారం గ్రామ మాజీ సర్పంచ్ బైరి మల్లేశం యాదవ్ గారిని అఖిల భారత యాదవ మహాసభ అధికార ప్రతినిధిగా నియమించినట్లు వారు తెలిపారు బీసీస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా బల్కం మల్లేష్ యాదవ్ కు అఖిల భారత యాదవ మహాసభ తరపున శాలువా తో సన్మానం చేసారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారామ్ యాదవ్ , రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేష్ యాదవ్, ఏరవేణి లక్ష్మణ్ యాదవ్ ,చెరుకు మనోహార్ యాదవ్, జిల్లా కార్యదర్శి బుర్ర వేణి తిరుపతి యాదవ్ ,శ్రీశైలం యాదవ్, పూదరి సత్తయ్య యాదవ్ ,యాదవులు పాల్గొన్నారు .

## మృతుని కుటుంబానికి సంఘ రమేష్ చేయూత

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని రాజారంపల్లి గ్రామ నివాసి , నిరు పేద కుటుంబానికి చెందిన గన్నెరువరం,చంద్రయ్య(వందు ) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందడం జరిగింది. ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు ,ఇతని మృతి వలన దిక్కు తోచని స్థితిలో కుటుంబ సభ్యులు ఉన్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న సామాజిక సేవకులు సంగ రమేష్ ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 20000 వేల రూపాయలు ఫోన్ పే ద్వార ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి చేయూత నిచ్చారు, వారిచ్చిన ప్రోత్సాహానికి కుటుంబ సభ్యులు సంగ రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ,గ్రామస్థులు తదితరులు ఉన్నారు

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాత వార్త:



పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సంస్కరణల సారథి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నిన్న రాత్రి అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం ఆయన చిత్రపటానికి శాస్త్రీయ చౌరస్తా వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. భారత దేశ ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్, ఆయన మృతి దేశానికి తీరని లోటు ఆర్థిక మాంద్యం నుండి భారత దేశాన్ని కాపాడేందుకు ఆర్థిక సంస్కరణలు చేపట్టారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడి లో పెట్టడం తో పాటు, ఆర్థికాభివృద్ధికి కృషి చేశారు. ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పారదర్శక పాలన సాగించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి, గ్రామీణ నిరుపేదలకు పని కల్పించి, వారి ఉపాధికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్ యమ రాజయ్య, కోఆప్షన్ మార్గం గంగాధర్, మాధవరెడ్డి, ఎండి అవేజ్, పెంట ప్రణయ్, పుల్లూరు వెంకటేష్, పూదారి నర్సాగౌడ్, పొట్ట రాజేశ్వర్, షేక్ మహ్మద్, జాకీర్ ,సుంకె ప్రసాద్, షకీల్, వకీల్, మహేందర్, ఆజాద్, దోమకొండ రమేష్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడు, పుల్ల రాజా గౌడ్ శంకర్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పెండింగ్ బిల్లుల మంజూరికై గాంధీ విగ్రహానికి వినతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



గ్రామ పంచాయతిల పెండింగ్ బిల్లుల మంజూరు క్నోస మాజీ సర్పంచ్ లు పట్టణంలోని ఖాదీ బండార్ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబందించిన బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ను కోరారు. ఈకార్యక్రమంలో ఆకుల రాజారెడ్డి, పీసు తిరుపతి రెడ్డి, చౌట్పల్లి అంజయ్య, అరెళ్ల రాజగౌడ్, బద్దం రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు చిరస్మరణీయం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:

భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మన్మోహన్ సింగ్ మరణించడంతో స్థానిక నంది చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమానికి హాజరైన లక్ష్మణ్ కుమార్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ హయాంలో ఆర్థిక సంస్కరణలతో దేశం అభివృద్ధి చెందిందని, ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర సాధన కోసం సోనియా గాంధీతో పాటు మన్మోహన్ సింగ్ లు సహకారం అందించారని పేర్కొన్నారు. ఆయన మృతి తీరని లోటు అని, తన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కాసేపు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, జక్కు రవీందర్, గాజు సాగర్, అప్పం తిరుపతి, మొగిలి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిబి రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

**- సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




క్షయ రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అవసరమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని దేశంలో 324 జిల్లాల్లో నిర్వహిస్తుందని, అందులో పెద్దపల్లి కూడా ఉందని, దీన్ని పెద్దపల్లి ప్రజలు ఉపయోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా టిబి సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి తెలిపారు. పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలోని కొత్తపలిల్ల గ్రామంలో ప్రభుత్వం క్షయ శిబిరం 100 రోజుల పథకకంలో భాగంగా జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్న కుమారి ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులలో స్క్రీనింగ్ పరీక్షలు, లక్షణాలున్నటువంటి వారి నుంచి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికిపంపారు. ఈ కార్యక్రమంలో డిపిపిఎం కె.ప్రభాకర్, ఎంఎల్‌హెచ్‌పి శ్రీ హర్ష, హెచ్ఈఓ సాంబయ్య, తిరుపతమ్మ, ఎఎన్ఎం సరోజ, ఆశాలు సరోజ, స్వప్న తదితరులున్నారు.

## మాజి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

ఓదెల ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భారతదేశ ఆర్థిక చరిత్రను కీలక మలుపు తిప్పి, ఎన్నో సంస్కరణలకు ఆధ్యుడు డాక్టర్ శ్రీ మన్మోహన్ సింగ్ మరణం పట్ల వారికి కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆధ్యులలో మన్మోహన్ సింగ్ ఒకరు అని కొనియాడారు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ చైర్మన్ గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు అని మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది అని ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి అని మన్మోహన్ సింగ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు కొవ్వతులతో నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం కోమరయ్య ,గాజుల శివశంకర్, కందుల అశోక్, పల్లపు కొమురయ్య, గాజుల సురేష్, బండారి చెంద్రయ్య, గుడి సాధాకర్ రెడ్డి, కర్కా మోహన్ రెడ్డి, గాజుల ఉపేందర్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, జంగా శ్రీనివాస్, బొబ్బల తిరుపతి రెడ్డి, మేర శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ గొప్ప మేధావిని కోల్పోయింది

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ కన్నుమూసిన మాజీ ప్రధాని



మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం మెట్పల్లి పట్టణంలోని కొమిరెడ్డి నివాసంలో పార్టీ కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు జరిగిన సంతాప సమావేశంలో పట్టణ వార్డు కౌన్సిలర్ యామరాజయ్య మాట్లాడుతూ దేశ ప్రధానిగా 10 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలందించిన మన్మోహన్ సింగ్ మాజీ ప్రధాని పివి ఆర్థిక సంస్కరణల్లో కీలకపాత్ర పోషించారని దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించి దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టారని కొనియాడారు ఆయన మృతి దేశానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్ల యాదవ్, పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, ఎండి రైసుద్దీన్, టిపిసిసి సోషల్ మీడియా కన్వీనర్ అవేజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్, న్యాయవాది ఎలుముల రాంబాబు, పొన్నాల ఎల్లేష్ ,సాహో శ్రీను, విజయ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

బోయినిపల్లి, ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేడు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి జిల్లాలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున ఉదయం 10.30 గంటల వరకు కలెక్టర్ కార్యాలయం వద్దకు రావాలని జిల్లా గ్రామపంచాయతీ సిఐటియు యూనియన్ పిలుపునిచ్చారు. గత ఆరు మాసాల నుంచి గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించడంలో, అలాగే కనీస వేతనం రూ. 18,000 పెంచడంలో, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా సౌకర్యం తదితర డిమాండ్లపై ఎన్నో సందర్భాలలో పోరాటం చేసిన కూడా ఈ ప్రభుత్వాల వైఖరిలో మార్పు కనబడటం లేదు కాబట్టి దీనికి నిరసనగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ గురిజాల శ్రీధర్, గ్రామపంచాయతీ కార్మికులు అక్కనపల్లి లచ్చయ్య, కత్తెరపాక నరేష్, కొండవేని నాగరాజు, కత్తెరపాక వెంకటేష్, కుడుకల పర్శరం, కురుమ సంజీవ్, జనగాం శ్రీధర్, దాసరి బాబు, గ్రామ పంచాయతీ, గ్రామాల కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళి

తంగళ్ళపల్లి,డిసెంబర్ 27,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఆర్.బి.ఐ గవర్నర్ గా, ఆర్థిక సంస్కరణల నిపుణులుగా దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి తీరని లోటు అన్నారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం కేంద్రంలో మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందాగా శుక్రవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రుల శాఖ సలహాదారుగా , ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా, ఆర్బిఐ గవర్నర్ వివిధ హోదాలలో పనిచేసిన మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, దేశానికి తీరని లోటు అని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ వెంకట రామ రావు, సెస్ డైరెక్టర్ కొట్టె పెల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు పులి లక్ష్మిపతి గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనుకయ్య, మాజీ ఎంపీటీసీ లు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, సాంబ లచ్చయ్య, పిట్టల రమేష్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుపుల మహేష్, పెంద్యాల శ్రీనివాస్ రెడ్డి, కొలుపుల ప్రవీణ్, వెంకట్ రెడ్డి, దయ్యాల రాజశేఖర్, గడ్డి కమలాకర్, అమ్మిగల్ల గోపాల్, ముదం శ్రీనివాస్, రఫీ, బేతి సుధాకర్, మహేందర్, బాబు, శ్రీకాంత్ చారి, లక్ష్మారెడ్డి, మ్యాన కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### సిఐటియు గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో.....

బోయినిపల్లి మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ గురిజాల శ్రీధర్, గ్రామపంచాయతీ కార్మికులు అక్కనపల్లి లచ్చయ్య, కొండవీని నాగరాజు, కత్తెరపాక నరేష్, కురుమ సంజీవ్, కత్తెరపాక వెంకటేష్, దాసరి బాబు, కుడుకల పరశురాం, గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## సర్వ శిక్షణ అభియాన్ ఉద్యోగ ఆధ్వర్యంలో మాజీ ప్రధానికి మన్మోహన్ సింగ్ ఘనమైన నివాళులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో సర్వ శిక్షణ అభియాన్ ఉద్యోగ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఘనమైన నివాళులర్పించారు. శుక్రవారం 18వ రోజు రిలే దీక్ష సందర్భంగా పట్టణంలో ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు అని అన్నారు. దేశ ప్రధానిగా విద్యాహక్కు చట్టం అమలు చేసిన మహనీయుడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మా సర్వ శిక్షణ అభియాన్ ఉద్యోగ సంఘం సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షణ అభియాన్ ఉద్యోగ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దేశ రాజకీయాలలో మహోన్నత వ్యక్తి, ఆర్థిక వేత సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడం తీరని లోటని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దిన మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక వేతని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగి స్వామి, ఒరుగంటి నరసింహులు, దేశెట్టి రాజశేఖర్, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజాం, ఎడబోయిన ప్రభాకర్, రాజనర్సు , నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్కపల్లి రాజ నర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డి, గుడికాడి కుమార్, ప్రసాద్ రావు, అజ్మీర భాస్కర్ నాయక్, సోషల్ మీడియా వారియర్ గౌరీశంకర్ ,జంగం రాజు, యాదుల్ల, చంద్రం యాదవ్, లచ్చయ్య, ప్రవీణ్, లక్కం బాబు, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగి నియమించాలని వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని రవీంద్ర గ్రంథాలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిని నియమించాలని కోరుతూ శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు నేరుగా జిల్లా కేంద్రానికి వెళ్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడు కు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం నిరుద్యోగ యువకులు సన్నద్ధం కావడానికి స్థానిక గ్రంథాలయంలో సరైన పుస్తకాలు. న్యూస్ పేపర్లు అందుబాటులో లేకపోవడం విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గ్రంథాలయంలో ఉద్యోగి లేకపోవడం మూలంగా గ్రంథాలయం మూతపడే ప్రమాదం ఉందన్నారు. నిరుద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా గ్రంథాలయానికి కావలసిన పుస్తకాలు తదితర సామాగ్రి సమకూర్చి ఔట్సోర్సింగ్ ఉద్యోగిని నియమించాలని చైర్మన్ కు అందజేసిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. వెళ్లిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్కపల్లి రాజ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజాం, గ్రామస్తులు గోపాల్ రెడ్డి, విట్టల్ గౌడ్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి సీఎం కప్ హ్యాండ్ బాల్ పోటీలకు గంభీరావుపేట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో ఈనెల 16న రైసింగ్ ఫిట్నెస్ అకాడమీ కాంపిటీషన్స్ లో కొత్తపల్లి పాఠశాల హ్యాండ్ బాల్ టీం మెన్ అండ్ ఉమెన్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలు ఈనెల 22 న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని హైస్కూల్లో నిర్వహించారు. కొత్తపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు. పి రామ్ కిరణ్, పదవ తరగతి, పి. స్వాతి, వి. శ్రీహర్షిని 9వ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు పిడి భాను తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు వెంకట రామారావు అభినందించారు.




## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి,డిసెంబర్ 27, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల మండల కాంగ్రెస్ నేతలు శ్రద్ధాంజలి ఘటించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ భారత రాజకీయాలకు మార్గదర్శకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. దేశం ఓ దిగ్గజ నాయకుడిని కోల్పోయిందని అన్నారు. దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలు అందించిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఉన్నతమైన వ్యక్తిగా, ఆర్థికవేత్తగా, సంస్కరణల పట్ల అంకితభావంతో ఉన్న నాయకుడిగా ప్రజల్లో ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. మాజీ ప్రధాని భారతరత్న నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టిన కొత్త ఆర్థిక వ్యవస్థకు బాటలు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొన్నాల పరుశురాం, ఆరెపల్లి బాలు, తిరుపతి రెడ్డి, మండల నాయకులు పుర్మాని రామ్ లింగారెడ్డి, గుగ్గిళ్ల శ్రీకాంత్, మోర లక్ష్మీరాజం, మునిగల రాజు, బైరినేని రాము, జూపల్లి రాజేశ్వరరావు, పొన్నం లక్ష్మణ్, పెద్దూరు తిరుపతి, చెన్నమనేని ప్రశాంత్, బాలసాని శ్రీనివాస్, ధర్మారెడ్డి చందు, వాసు, మల్లేశం యాదవ్, రెడ్డి పరశురాములు, ఆసాని సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



మాజీ దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు రూపొందించాలని అన్నారు. ఆర్థిక మంత్రిగా, రెండు పర్యాయాలు ప్రధానిగా దేశానికి సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, మాజీ పట్టణం అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, సూర్య దేవరాజ్, ఆకునూరు బాలరాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడిపై పోరాటం చేసిన చరిత్ర సిపిఐ పార్టీది

## జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

ఓదెల ప్రభాత వార్త:

దేశంలో దోపిడి పాలనపై పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. దేశంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో శుక్రవారం మండల కార్యదర్శి క్నోడ స్వామి అధ్యక్షతన జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సిపిఐ జెండా ను ఎగురవేశారు అనంతరం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఆది మధుసూదన్ రావు కు, మాజీ ఎంపిటిసి ఈరవేణి శంకరయ్య కు, పార్టీ సీనియర్ నాయకులు సామ మోహన్ కు, తుమ్మల బాపు కు, సింగరేణిలో పనిచే రిటైర్డ్ అయిన కార్మికులు ఉజ్జతుల శంకర్ కు, పిట్టల రాజేశం కు. శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు అనంతరం సదానందం మాట్లాడుతూ,దేశ స్వాతంత్రంకోసం బలిదానాలు చేసి అనేక పోరాటాలు నిర్వహించి త్యాగాలకు నిలయమైంది సిపిఐ మాత్రమే అని అన్నారు. అంతరాలు లేని సమాజం కోసం పేదవాడి రాజ్యం రావాలని, కులాలకు, మతాలకతీతంగా సమసమాజ స్థాపనకై నిత్యం ప్రజలను చైతన్యం చేస్తున్న పార్టీ అని అన్నారు దేశ స్వాతంత్రం కోసం స్వరాజ్యం కావాలని ఎలుగెత్తి చాటిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరీకీ వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా నైజాం రాజ్యంలో దొరల గడీలను కూలదోసి గ్రామాల్లో ప్రజాస్వామ్యంను కాపాడుట కోసం 3000 గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాలు భూమిని పేదలకు పంచి 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకుల బలిదానంతో ఈ ప్రాంత స్వేచ్ఛ వాయువుల కోసం రక్త తర్పణము చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పూట చరిత్రను నేటి తరానికి అందించేందుకు పాఠ్యాంశాలలో చరిత్ర



చేర్చాలని, నాటి అమరుల స్ఫూర్తి తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయంపై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు నాయకులు ప్రశ్నించే గొంతుగా మారాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మానస్ కుమార్. మండల సహాయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి జిల్లా సమితి సభ్యులు పల్లె గట్టయ్య వివిధ గ్రామాల గ్రామ శాఖ కార్యదర్శులు సూత్రల స్వామి, తుమ్మల సదయ్య. రామడుగు వెంకటేష్ ఈరవేణి సమ్మయ్య. పెనుకుల శ్రీనివాస్ పాల్గొన్నారు

## చదరంగం క్రీడాకారున్ని సన్మానించిన ఎమ్మెల్యే

ప్రభాత వార్త ఎలిగేడు



సుల్తానాబాద్ జెడ్పిహెచ్ఎస్ గ్రౌండ్లో జరిగిన సీఎం కప్ లో చదరంగం పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటి పెల్లి సతీష్ బాబు కుమారుడు తాటి పెల్లి విశాల్ ను శుక్రవారం శివ పల్లెలోని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు స్వగృహంలో శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి పల్లెల నుండి జాతీయస్థాయికి క్రీడల్లో ఎదిగేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తు న్నాడన్నారు విశాల్ తన ప్రతిభ ద్వారా ఎన్నో పథకాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో రంగు శ్రీనివాస్ గౌడ్, ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కేశెట్టి రాఘవేంద్ర క్రీడాకారుడు కేశెట్టి రిసిరాజులతోపాటు పలువురు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దూళికట్ట సతీష్ దంపతులకు, అదే విధంగా అడ్డగుంటపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాదరవేణి శ్రీనివాస్ దంపతు లకు కుమారులకు జన్మనివ్వగా, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నూతనంగా జన్మించిన పిల్లలను ఎత్తుకొని ఆశీర్వదించి, ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి బర్త్ రఫ్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. గోదావరిఖని శ్రామిక్ భవన్ నుంచి ప్రధాన చౌరస్తా వరకు శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదం కాదు... మానవతా వాదం ఉండాలని, సనాతన ధర్మం కాదు... సమ ధర్మం ఉండాలని, తన జీవితాంతం పోరాడిన భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమ నాయకుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అగౌరవపరిచే విధంగా సాక్షాత్తు పార్లమెంట్‌లో కేంద్ర బిజెపి ప్రభుత్వ హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాల్సిన ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను వెనుకేసుకు రావడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా బాధ్యతారహితంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రిని బర్తరఫ్ చేయాలని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తరుపున ఇప్పటికైనా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి నగ్న స్వరూపాన్ని భారత ప్రజానీకం, సామాజిక ఉద్యమకారులు అర్థం చేసుకొని దేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం మనువాద సిద్ధాంతాన్ని మట్టికరిపించే విధంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల కుమారస్వామి, కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు, మెండే శ్రీనివాస్, ఎన్.బిక్షపతి, ఎమ్.రామాచారి, జి.జ్యోతి, సీపల్లి రవీందర్, నరువట్ల నర్సయ్య, మేదరి సారయ్య, వడ్లకొండ నాగమణి, నంది నారాయణ, వంగల శివరామిరెడ్డి, దుర్గాప్రసాద్, జనార్ధన్ రెడ్డి, తాళ్ళ శ్రీనివాస్, శశి కిరణ్, శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

## మద్దెల దినేష్‌కు సిపిఐ పార్టీ ప్రజా సంఘాలకు ఎటువంటి సంబంధం లేదు

గోదావరిఖని, ప్రభాతవార్త.

అన్యవర్గ ధోరణి అవలంబిస్తున్న మద్దెల దినేష్‌కు సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలకు ఎటువంటి సంబంధం లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజు అన్నారు. కొంత మంది వ్యక్తులు, పార్టీ ప్రజా సంఘాల పేరుతో ఇచ్చే పత్రికా ప్రకటనలకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని వారు పేర్కొన్నారు. కేవలం తమ వ్యక్తి గత పేరు కోసం పాకులాడటమే తప్ప పార్టీకి వారి వల్ల ఒరిగిందేమీ లేదని వారు అన్నారు. కనీసం పార్టీ సభ్యత్వం కూడా వారికి లేదని అన్నారు. పార్టీలో ఉన్న వివిధ హోదాలను తగ్గించినప్పటికీ కొంత మంది నాయకులు చేస్తున్న ప్రోత్సాహం వల్ల పార్టీలో విచ్ఛిన్నకరులు తయారవుతున్నారని వారు తెలిపారు. వారిచ్చే ప్రకటనలు పార్టీకి సంబంధం లేదని వారన్నారు. వ్యక్తిగత పోకడలతో పోవడంతోపాటు సిపిఐ ప్రజా సంఘాల పేరును వాడుకొని వ్యక్తిగతంగా ఎదిగే ప్రయత్నం చేస్తున్న కారణంగా మద్దెల దినేష్‌కు సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. రామగుండం నగర సమితిలో పార్టీ పేరిట ఎటువంటి కార్యక్రమాలు చేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## దివంగత నేత మన్మోహన్ సింగ్‌కు వాకర్స్ నివాళి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



దేశ మాజీ ప్రధాని ఆర్థిక శాస్త్రవేత్త మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ దేశం అదోపతి లో ఉన్న సమయంలో ఆర్థిక శాఖ మాతులుగా పనిచేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తన మేదా సంపత్తితో దేశ ఆర్థిక పురోభి వృద్ధికి పాటుపడి దేశాన్ని అగ్రస్థానంలో నిలిచారని కొనియాడారు. ఆయన మరణం దేశానికి తీ రని లోటని , అసోసియేషన్ తరపున రెండు నిమిషాలు మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వాకర్లు రమేష్, రవీందర్ , శ్రీనివాస్, ప్రకాష్ , రాజలింగం, భాస్కర్, తది తరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ఎలిగేడు:



భారతదేశ మాజీ ప్రధాని సంస్కరణల కర్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శుక్రవారం శివపెల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో సంతాపం తెలిపి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాడు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్తగా జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచలుగా ఎదిగి ప్రధానమంత్రి స్థాయికి చేరుకోవడం గొప్ప విషయం అన్నారు సోమిడిగా పేరు ఉన్న మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలు చేసి ప్రపంచ పటంలో భారత దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన గొప్ప రాజకీయవేత్త అన్నారు ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు సిద్దేశ్వర్ ఎంపిక

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి జూడో పోటీలకు గెల్లు సిద్దేశ్వర్ ఎంపికయ్యాడు. ఇటీవల సుల్తా నాబాద్ నిర్వహించిన సీఎం కప్ పెద్దపెల్లి జిల్లా స్థాయి జూడో టోర్న మెంట్ లో గెల్లు సిద్దేశ్వర యాదవ్ పాల్గొని మంచి ప్రతిభను కనబ రిచి కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యాడు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో పెద్దపెల్లి జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సురేష్ ,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, దాసరి రమేష్, గెల్లు మధుకర్, తదితరులు అభినందించారు

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుష్పాంజలి ఘటించి, శుక్రవారం డిల్లీలో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన అత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. భారతదేశం ఆర్థికవేత్త, నిరాడంబరి ఒక గొప్ప మహోన్నత వ్యక్తిని కొల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ రూపురేఖలే మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని కొనియాడారు. దశాబ్ద పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారని తెలిపారు. ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, సమాచార హక్కు చట్టం ఇలా ఎన్నో సంస్కరణలు చేసి దేశ రూపురేఖలు మార్చారని కొనియాడారు. మన్మోహన్ సింగ్



ప్రధానిగా ఉన్న సమయంలోనే 15వ లోకసభలో తాను పార్లమెంట్ సభ్యుడిని అని ఎన్నో సమావేశాల్లో ప్రధాని మన్మోహన్ సింగ్ తో కలిసి పాల్గొన్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే సమయంలో నేతలందరినీ ఒక్కతోటి పైకి తీసుకురావడానికి సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ పట్ల తనకంటూ ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన మన్మోహన్ సింగ్ ఇకలేరు అనే వార్త తీవ్రంగా కలిసి వేస్తుందన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో మన్మోహన్ సింగ్ చిరస్థాయిగా నిలుస్తారని మంత్రి పొన్నం తెలిపారు.

# దివ్యాంగుల జాబ్ మేళాకు అనూహ్య స్పందన

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: మహిళలు, పిల్లలు, వికలాంగులు వయోవృద్ధుల శాఖ, యూత్ ఫర్ జాబ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన దివ్యాంగుల జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. 17 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ మేళాలో పాల్గొనగా 348 మంది దివ్యాంగులు ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో 165 మంది దివ్యాంగులు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఉన్నారు..102 మందిని వివిధ కంపెనీలలో పలు ఉద్యోగాలకు ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాబ్ మేళాను సందర్శించారు. మేళాకు హాజరైన కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి ఉద్యోగాల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపిక విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, యూత్ ఫర్ జాబ్స్ కోఆర్డినేటర్స్ మధుసూదన్ షాహిద్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, ఉపాధి కల్పన అధికారి



తిరుపతిరావు, వారధి మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, సిడిపిఓలు కస్తూరి, సుగుణ, శ్రీమతి, ఎఫ్ఆర్వో రఫీ పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: భారతదేశం ముద్దు బిడ్డను కోల్పోయిందని, మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక సంస్కర్త, ప్రజా నాయకుడు. నవ భారత రూపశిల్పి, లెజెండ్ అని, మన్మోహన్ సింగ్ చేసిన సేవలను దేశం ఎన్నటికీ మరువదన్నారు. శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యను, పరిపాలనను సమానంగా అందించిన అరుదైన రాజకీయ నాయ కుల్లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఒకరని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలకపాత్ర పోషించారని, దేశానికి ఆయన చేసిన సేవ, ఆయన రాజకీయం జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అని, భరత మాత ముద్దుబిడ్డల్లో ఒకరైన మన్మోహన్ కు మనస్ఫూర్తిగా నివాళుల ర్పిస్తున్నానని రాజేందర్ రావు తెలిపారు.

ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ జేస్తున్నానని చెప్పరు. మన్మోహన్ సింగ్ ప్రధానిగానే కాకుండా ఆర్థిక మంత్రిగా, ఎన్నో ఉన్నతమైన పదవుల్లో అత్యుత్తమంగా పనిచేశారని గుర్తు చేశారు. దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్రవేశారని, పార్లమెంట్ లో ఆయన ప్రసంగాలు గొప్పగా ఉండేవని,. ప్రధానిగా దేశ ప్రజల జీవితాలు మెరుగుపరిచేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. జ్ఞానం, సమగ్రతతో మన్మోహన్ సింగ్ దేశాన్ని ముందుకు నడిపించిన గొప్ప నేత అని అన్నారు. దేశం దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిని కోల్పోయిందన్నారు. మన్మోహన్ పటిష్టమైన ఆర్థిక విధానాలు దేశంలో పేదరికాన్ని తగ్గించాయని తెలిపారు. రాజకీయాల్లో కొద్ది మంది మాత్రమే ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తారని, ఆ కొద్ది మందిలో ఒకరు మన్మోహన్ సింగ్ అని, ఆయన నిజాయితీ దేశానికి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

### కరీంనగర్‌లో పర్యటించిన కమీషనర్

# చాహాత్ బాజ్ పాయ్



కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ నివాస గృహాల పథకం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను నగరపాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. కరీంనగర్ లో శుక్రవారం ఆదర్శనగర్, సుభాష్ నగర్, అంభేద్కర్ నగర్ లో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టిన ఇంధిరమ్మ ఇండ్ల సర్వే ను తనిఖీ చేసి పరిశీలించారు. సర్వేపై అధికారులను ఆరా తీశారు. అనంతరం సర్వే పై సలహాలు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు నగరంలోని హౌజింగ్ బోర్డులో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. స్మార్ట్ సిటీ లో నగరపాలక సంస్థ ద్వారా పాఠశాలను పెద్ద ఎత్తున నిధులను కేటాయించి అధునీకరణ పనులు చేపట్టారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## కరీంనగర్ వార్త

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం



శంకరపట్నం ప్రభాతవార్త :మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారతదేశ మాజీ ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ మరణించగా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్ మన్మోహన్ సింగును గుర్తు చేసుకుంటూ కార్యకర్తలు నాయకులు మౌనం పాటించారు, ఈ సందర్భంగా గోపగోని బస్వయ్య గౌడ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన సేవలను గుర్తు చేస్తూ అతను రెండు సార్లు భారతదేశ ప్రధానమంత్రిగా ఆర్బిఐ గవర్నర్గా చేసిన సేవలు చిరస్మరణీయమని భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహానుభావుడు అన్నారు. ఆర్థికవేత్తగా, విలినిబిలీ ప్రతిపాదించిన ప్రధానమంత్రిగా దేశానికి అభివృద్ధి చేసిన నాయకుడిగా పేరు పొందారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూత్ కమిటీల ఏర్పాటు



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం జరుగుతుందని, పోలింగ్ బూత్ పటిష్టత కోసం మరింత దృష్టి సారిస్తున్నామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, ఎన్నికల అధికారి కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు. సంఘటన పర్వ్ 2024లో భాగంగా కరీంనగర్ లోని సెంట్రల్, సౌత్ జోన్లలో 50,11 డివిజన్లో బూత్ కమిటీల ఎన్నికల సమావేశం నిర్వహించారు..సమావేశంలో ఆయా డివిజన్ల పోలింగ్ బూత్ నిర్మాణం కోసం స్థానిక నాయకుల అభిప్రాయాలతో నూతన పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు.144 పోలింగ్ బూత్ కు కొత్తకొండ అరుణ్ , 304 కు అడ్ల విక్రం రెడ్డి 305 కు కాచం చంద్రశేఖర్ ,306 కు కోట్ర తిరుమల పటేల్, 307 కు గుర్రం శ్రీయజ్ఞ గౌడ్ 308 కు గోలి సురేష్ లు ఏకగ్రీవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 290 బూత్ అధ్యక్షుడిగా మంద మహేష్, 390 బూత్ అధ్యక్షుడుగా కనకం సన్నీ ,288 బూత్ అధ్యక్షుడిగా ఏ విజయ భార్గవ్, 289 బూత్ అధ్యక్షుడిగా జి కనకరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశాల్లో మాజీ మేయర్ డి శంకర్, కార్పొరేటర్ కొలిపాక అంజయ్య, సెంట్రల్, సౌత్ జోన్ కన్వీనర్ లు తణుకు సాయి కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, గుంజేటి శివకుమార్, అడిచర్ల రాజు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు దేవిశెట్టి నవీన్ కుమార్, బైరి శ్రీనివాస్ లతోపాటు స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు జంగాలపల్లి కుమార్, మైపాల్ రెడ్డి, బొడిగె సాయి చందన్, శ్యామల ,శ్రీనివాస్, రవీందర్, వెంకటేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ధనుర్మాసం ఉత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరంలోని 33 వ డివిజన్ భగత్ నగర్ హరిహర క్షేత్రం లో ధనుర్మాసం వేడుకలు ఘనంగా జరిగాయి. ధనుర్మాసం వేడుకల సంధర్భంగా శుక్రవారం రోజు నగర ప్రథమ పౌరుడు మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు శ్రీవేంకటేశ్వర ఆలయానికి సారె ఒడిబియ్యంను ఊరేగింపుగా తీసుకెల్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రోచ్చరణల మద్య గోదాదేవి అమ్మవారు వేంకటేశ్వర స్వామీ వారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ ఉత్స వాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

# పెండింగ్ వేతనాలు, ప్రయోజనాల కై గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె

కమలాపూర్, ప్రభాత వార్త:
మండల శాఖ జేఏసీ పిలుపు మేరకు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్మికులు రెండు రోజుల టోకెన్ సమ్మె చేపట్టారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పిస్తూ సమ్మె ప్రారంభమైంది. ప్రభుత్వం తమకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. అలాగే గ్రామ పంచాయతీ సిబ్బందిని రెండో పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని, వేతనాల వర్గీకరణకు సంబంధించిన జీఓ నంబర్ 60ని అమలు చేయాలని, జీఓ నంబర్ 51ని సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అదనంగా వారు బహుళ ప్రయోజన పథకాన్ని రద్దు చేయాలని, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ సెక్రటరీలుగా పదోన్నతి కల్పించాలని, గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ



భద్రత, 5 లక్షల పదవీ విరమణ ప్రయోజనాలు, ఈఎస్ఐ, పిఎఫ్, ఇతర ప్రయోజనాలను అందించాలని వారు కోరారు. ఈ సమ్మె కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్ల భాస్కర్, కమలాపూర్ మండల అధ్యక్షులు ఇసంపల్లి ఐలయ్య, గ్రామపంచాయతీ కార్మికులు పురుషోత్తం, రమేష్, నరేష్, సురేష్, జి. రమేష్, గీత, రమ తదితరులు పాల్గొన్నారు.

# నేటి మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశం విజయవంతం చేయాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
ఈనెల 28న శనివారం ఉదయం 10.30 గంటలకు కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించే మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ రామంచ భరత్ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు వెయ్యి గొంతులులక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి సోమన్న నేతృత్వంలో జనవరి 3వ తారీకు నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం 10.30 గంటలకు కరీంనగర్ జిల్లా కళా నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని, కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలు, అన్ని మండలాలు, అన్ని గ్రామాల కవులు, రచయితలు, గాయకులు, పురుషులు, మహిళా డప్పు కళా బృందాలు, మాదిగ ఉపకులాల వృత్తి కళాకారులు, కళా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్, ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం



వెంకటస్వామి, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఒల్లాల వాణి, తెలంగాణ మాదిగ రచయితల వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, ప్రముఖ డప్పు వరల్డ్ గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు), ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్, జిల్లా కార్యవర్గంతో పాటు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

# మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం

వీణవంక, ప్రభాత వార్త:
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం వీణవంక బస్ స్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా, వాణిజ్య మంత్రిగా, ఆర్థిక సలహాదారుగా దేశ ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన నాయకులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాడి రాజి రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.



ఎజాజ్ పాషా, నాయకులు కాంతాల కొండల్ రెడ్డి, వీణవంక దిలీప్, హాజీమియా, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు రాకేష్, మోటం ఐలయ్య, వడ్డేపల్లి ఓదెలు, రెడ్డిరాజుల పోచాలు, ఓరేం బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:
భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సంకరి రమేష్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన్నంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రుల శాఖ సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా ఆర్బిఐ గవర్నర్ వివిధ హోదాలలో పనిచేసిన మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి దేశానికి తీరని లోటు అని అన్నారు. 1991, 2004లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని తన నైపుణ్యం



తో గట్టెక్కించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశారన్నారు. విద్యాహక్కు చట్టం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టం ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగురి సదయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల రవి గూడెపు సారంగపాణి ఎండి సజ్జు పతకాల అనిల్ లింగారావు కౌన్సిలర్లు దిద్ది రాము రావికంటి రాజు శ్రీపతి నరేష్ దొడ్డే సదానందం దొడ్డే శ్రీకాంత్ బుర్ర కుమార్ పిడుగు భాగ్య స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు

తుర్కపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార
తుర్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కలకుంట్ల సత్యనారాయణ గౌడ్, వల్లపు భగవంతు, కాశ బోయిన పెద్దలు, కసిరె బోయిన బక్కులు, చిన్నారి కైలాసం చిన్నారి పెంటయ్య చందేపల్లి కాశయ్య, బానోతు యాదమ్మ, దొంకని మల్లయ్య, బొట్టు భూమయ్య, నాగారం అంజయ్య, బుజ్జిక మైపాల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు



హుజూరాబాద వార్త

# మన్మోహన్ సింగ్ మృతికి నాయకులు సంతాపం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పిస్తూ భారతదేశ ఆర్థిక రంగాన్ని మార్చిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఐదు నిమిషాలు మౌనం పాటించారు. కమలాపూర్ మండలం బస్టాండ్ కూడలిలో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో రవీందర్ మాట్లాడుతూ.... మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా ఉన్న కాలంలో దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చేశారని వారి ఆర్థిక సంస్కరణలను కొనియాడారు. ప్రఖ్యాత ఆర్థికవేత్త, సంస్కర్తగా మన్మోహన్ సింగ్ కీర్తిని ఎత్తిచూపారని, అతనికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బాలసాని రమేష్, చరణ్ పటేల్, బిక్షపతి, పరశురాములు, రవీందర్, కుమారస్వామి, మనీష్, రాజు, విజేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా అయితు రమేష్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా నాయకులు ప్రకటించారు. వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా అయితు రమేష్ ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా గుడివాడ సతీష్, కోశాధికారిగా రేణికుంట్ల రాజును ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ పాత కమిటీ డిసెంబర్ 31 న ముగుస్తుందని, నూతన కమిటీ జనవరి 1 నుండి బాధ్యతలు స్వీకరిస్తారని వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ క్లబ్ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు. వాసవి క్లబ్ అభివృద్ధికి క్లబ్ సభ్యుల సహకారంతో ముందుకు కొనసాగుతామని, మాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకినపల్లి శ్రీనివాస్, వ్యాసాని రమేష్, గందె ప్రవీణ్, గంప సురేందర్, గంగాధర్, మంచాల రాంబాబు, రావికంటి నీలకంఠం తదితరులు ఉన్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

వీణవంక, ప్రభాత వార్త:
ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... బత్తిని నరేష్ గౌడ్ ఇంటి వద్ద గల గడ్డివాము ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గమనించిన నరేష్ వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. హుటాహుటిన ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు.



# బీర్పూర్ లో సంచల్నన సృష్టించిన దోపిడి కేసులో మరొకరి అరెస్ట్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

బీర్పూర్ కి చెందిన కాసం ఈశ్వరయ్య కిరాణం షాపు పెట్టుకొని జీవిస్తాడు. ఈ నెల 14న ఉదయం అందాద 5.00 గంటలకు నిద్రలేచి బాత్రూమ్ కి వెళ్తుండగా గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు మంకీ క్యాప్ లు దరించి తనను అరిస్తే చంపుతామని వాళ్ళ చేతిలో ఉన్న చిన్న తుపాకి తో బెదిరించి ఇంట్లోకి లాక్కెల్లి తనను కొట్టి తన బార్యను కూడా చిన్న తుపాకితో బెదిరించి అక్కడే ఉన్న గుడ్డ పేగులతో కట్టేసి, అరవకుండా నోట్లో గుడ్డ పేగులు కుక్కి వారి వొంటి మీద ఉన్న బంగారు ఆభరణాలు మరియు డబ్బులను దోపిడి చేసుకొని వెళ్ళినారు. అనే దారకాస్తు పైన బీర్పూర్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది. దర్యాప్తు లో బాగంగా జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం , జగిత్యాల డిఎస్పి రఘుచందర్ ఆధ్వర్యం లో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. పోలీసు విచారణలో కొందరు నిందుతులు దర్మపురి మండలం లోని తుమ్మెనల గుట్ట దగ్గర ఉన్నారని నమ్మకమైన సమాచారం మేరకు తేదీ.20.12.2024 ఉదయం 11.00 గం.లకు సహదేవ్ హోటల్ దగ్గర ఆరుగురు నింధితులను అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు . వివరాల్లోకి వెళితే మున్నీసుల శ్రీనివాస్, చిప్పబత్తుల తులసయ్య , బక్కెనపల్లి అరుణ్ , యశోద శ్రీనివాస్ , సైదు సహదేవ్, రత్నం మాణిక్యం మరియు ముకునూరి కిరణ్ కుమార్ లు ఒక గ్యాంగ్ గా యేర్పడి కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రం తో గుప్తా నిదుల కోసం వెతుకుతుండే వారు . ఎక్కడ కూడా గుప్తా నిధులు దొరకకపోవడం తో పై వారంధరు కలిసి ఎవరన్నా బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకుంధమని అనుకోని ఒకరోజు తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హోటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న ఒక సేటు కాసం ఈశ్వరయ్య ఇంట్లో తాను, అతని బార్య మాత్రమే ఉంటారు, వారు ముసలి వాళ్ళని, వాళ్ళ ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే మనకు డబ్బు, బంగారు అబరణాలు ధోరుకుతాయని పథకం వేసుకొని. తేదీ 13.12.2024 రోజున రాత్రి పై అందరూ తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హోటల్లో కలుసుకొని. మంకీ క్యాప్ లు దరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు ఒక నెంబర్ లేని వైట్ కలర్ అస్సేస్125 స్కూటీ, బ్లాక్ కలర్ ఫ్యాషన్ ప్రో బైక్ ల మీద బీర్పూర్ కి వెళ్ళి అర్ధరాత్రి 2.30 గం. లకు కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర జొక్కొని ఉన్నారు. ఉదయం 5.00 గం.లకు ఈశ్వరయ్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అధిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించి , ఇంట్లోకి ఈడుచుకెళ్లి ఈశ్వరయ్య బార్యను కూడా కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి. వారిని కట్టేశారు. వారి వొంటి మీద ఉన్న బంగారు ఆబరణాలు, ఇంట్లో ఉన్న డబ్బులు దోపిడి చేసుకొని పారిపోయారు. ఈ కేసులో పరారీ లో ఉన్న ముకునూరి కిరణ్ కుమార్ ఎ/ఎ బ్రహ్మయ్య ఎ/ఎ పోచమ్మవాడ, మంచిర్యాల అనునతడు ఈరోజు తన భార్య, అన్న వత్తిడి మేరకు జగిత్యాల రూరల్ సీఐ వై. కృష్ణారెడ్డి ముందు లొంగిపోయాడు. నిందితుడినుండి బంగారు పుస్తెలు, మాటీలు, బుట్టాలు, వెండి కాళ్ళ పట్టీలు, నేరం చేయడానికి ఉపయోగించిన యాక్సిస్ 125 స్కూటీ మరియు సెల్ ఫోన్ స్వాధీనపరుచుకొని రిమాండ్ కు తరలించనైనది. ఈ కేసులో దోపిడీకి గురైన మొత్తం బంగారం, వెండి వస్తువులను, నగదును పోలీసులు రికవరీ చేయనైనది.ఈ కేసును ఛేదించడంతో బీర్పూర్ పోలీసులపైన మండల ప్రజలు అభినందనలు కురిపిస్తున్నారు





# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపం

*కోరుట్ల, ప్రభాతవార్త*

మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థిక వేత్త డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో జరిగిన సంతాప సభలో మాట్లాడుతూ దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా చేసిన సేవలు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు ఆర్థిక పటిష్ట భారత్‌గా రూపాంతరం చెందడానికి కారకులయ్యారని ఆ తర్వాత ప్రధానమంత్రిగా 10ఏళ్లు పాటూ దేశానికి ఎనలేని సేవ చేశారన్నారు. మన్మోహన్‌సింగ్ హయంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నయీం, మ్యాకల నర్సయ్య, అన్నం అనీల్, పుప్పాల ప్రభాకర్, ఎంబెరి నాగభూషణం, వసీం, వసీద్, జిందం లక్ష్మీనారాయణ, ఎఆర్.అక్బర్, మున్ను, షేక్ మహమ్మద్, విజయ్, రమేష్, నాగరాజ్, సోగ్రాభీ, భూమారెడ్డి, రాజేష్, భాస్కర్, వెంకటేష్, గంగాధర్, ముజబిత్, అయూబ్, రాజు, రియాజ్, భూమయ్య, లక్ష్మీనారాయణ, రిజ్వాన్,



సోహెల్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో…

మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక సంస్కరణల దిక్సూచీ మన్మోహన్ సింగ్, ఆయన మృతి దేశానికి తీరని లోటన్నారు. ఆర్థిక మాధ్యం నుండి భారతదేశానికి కాపాడేందుకు ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ మ్యాదం వినోద్‌కుమార్, చేపూరి నాగరాజు, లాజర్, రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి, మార్గం నవీన్, నర్సయ్య, గంగాధర్, జలేందర్‌గౌడ్ , నారాయణరెడ్డి, ప్రేమ్‌సాగర్, రాజు, మతిన్, మధుకర్, రామస్వామి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

భీమారంలో…

భీమారం : ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక సంస్కరణల దిక్సూచీ మన్మోన్‌సింగ్‌ని, ఆయన మృతి దేశానికి తీరని లోటని, ఆర్థిక మాంధ్యం నుండి భారతేదేశాన్ని కాపాడేందుకు ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కూరి నరేష్, నాయకులు ముంజ కిషన్, సయ్యద్, రాజరెడ్డి, అరుణ్, రవి, నరేష్, వెంకటచారి, గంగాధర్, సంజీవ్, శంకర్, తిరుపతి, శంకర్, రాజరెడ్డి, స్వామి, మబ్బుల్, జీవన్, గంగరాజం, గంగాధర్, వినిత్, సుమలత, శంకర్, మారుతి, నాగరాజ్, గంగారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం..

## మన్మోహన్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసినజగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి పట్ల జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ . ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ ప్రధామంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రిగా, ఆధునిక మరియు ప్రగతిశీల భారత్‌కు పునాది వేసిన మైలురాయి లాంటి ఎల్‌పీజీ ( లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) సంస్కరణలను ఆయన ప్రవేశపెట్టారు. పీవీ, మన్మోహన్ ద్వయం దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడింది. స్థిరత్వాన్ని పునరుద్ధరించారు. వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయి. యూపీఏ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ), సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ), విద్యా హక్కు వంటి మైలురాయి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. ఇది మిలియన్ల మంది జీవితాలను తాకిందన్నారు. ఆయన మేధస్సు, చిత్తశుద్ధి, ప్రజా సేవ పట్ల అంకితభావం దేశాభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేసిన నాయకుడిగా ఆయనను నిలబెట్టాయి. మన్మోహన్ సింగ్ పనితనం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని మున్సిపల్ చైర్పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం గారు,రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు గారు మరియు కౌన్సిలర్లు బాలే లత శంకర్,శ్రీలత రామ్మోహన్ రావు ,దాసరి లావణ్య ప్రవీణ్,కూతురు పద్మ శేఖర్,బద్దం లత జగన్,పద్మావతి పవన్, క్యాదాసు నవీన్, నాయకులు వీరబత్తిని శ్రీనివాస్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,రామకృష్ణ రెడ్డి,రంగు మహేష్, చిట్ల మనోహర్, ,తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యి గొంతుల ప్రదర్శన సన్నాహక సమావేశం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లో జరుగబోయే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల ప్రదర్శనకు సంబంధించి కళాకారుల జిల్లా అధ్యక్షులు మారంపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి, మల్యాల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెయ్యి గొంతులు, లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వాహణ కమిటీ అధ్యక్షులు ఏపూరి సోమన్న నేతృత్వంలో మహా ప్రదర్శన కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ సూచనల మేరకు మాదిగల హక్కుల కోసం మొదటిసారి డప్పులు కొడుతున్నామని, జనవరి 3 నుండి ఫిబ్రవరి 3వరకు కళానాయకుల కవాతు ఉంటుందన్నారు. మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలని, ఎస్సీ వర్గీకరణ కోసం 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకొని మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారని, వెయ్యి గొంతులు లక్ష డప్పులు నేతృత్వంలో చేపట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగ నాయకుల కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారంపల్లి శ్రీధర్, మల్యాల సతీష్, గంగజల, జంగిలి స్వామి, గంగాధర్, సురేష్,గంగాధర్, చందు, నవ్య, శంకర్, రాజేష్, రాజశేఖర్, వినోద్, శ్రీనివాస్, అంజయ్య, రమేష్, దీపక్, కిరణ్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**108 కలశాలతో అయ్యప్పకు ప్రత్యేక అభిషేక పూజలు**

**అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన వేంకటేశ్వర మణికంఠ ఆలయం**

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరమణికంఠ ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా భాష్యం శ్రీనివాస్ గురుస్వామి, ఆలయ ప్రదాన అర్చకుడు పోలోజు చరణాచార్యుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి అయ్యప్ప మహాపడి పూజ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయంలో గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. భాష్యం శ్రీనివాస్ స్వామి అయ్యప్ప మాలధారణ ప్రత్యేకత, అయ్యప్ప జీవిత చరిత్రను వివరించి ఈ సందర్భంగా ఆయన పాడిన అభిషేకం పాటలతో పాటు అయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.108 కళశాలతో అయ్యప్ప స్వాములందరూ ఆ హరిహార పుత్రుడికి జలాభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పదునె ట్టాంబడిపై 18 కలశాలకు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి, మహాపడి ముట్టించడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసిన అన్నదాన ట్రస్టు సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ పూజల్లో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబయ్య కౌన్సిలర్లు చేపూరి హేమ సత్య నారాయణ, నలుమాచు జ్యోతిరామకృష్ణ, ఆలయ గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి



శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, సభ్యులు ఎన్నం మునిందర్, దండె సత్యానందం, బొడిగె వెంకన్న, ఎలిగేటి రాములు, మునిగాల సుధాకర్, పోరండ్ల బాస్కర్ గురుస్వాములు కత్తి రమేష్, సింహాచలం హరికృష్ణ, దండె రవీందర్, బండారి వీరమల్లు, ఐల్ల మల్లేశం, పొన్నం రాజేశ్, మరిమడ్ల రాజు, బత్తిని ప్రశాంత్ భజన మండలి సభ్యులు దండె లింగన్న, దూస రాము, కటుకం మహేష్, చీకట్ల లచ్చయ్య, బ్రహ్మణ పెల్లి నాగరాజు, పుసాల భూమేష్, సతీష్, పిల్లి సాయి, పిట్టల సురేష్, సత్యం, మల్లేశం, తాటిపెల్లి అభి, వడ్లకొండ శ్రీనివాస్, ఇప్పనపెల్లి రాజేశం తదితరులు ఉన్నారు.

# చొప్పదండి వార్త

## మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

చొప్పదండి ప్రభాతవార్త



ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ మాజీ ప్రధాని పద్మ విభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా చొప్పదండి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వారి మరణం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాకుండా యావత్ భారతదేశానికి తీరని లోటని, ఇటువంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా దురదృష్టకరమన్నారు. కార్యక్రమం లో , పట్టణ అధ్యక్షు లు నిజానపురం చందు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టె అశోక్, మార్కెట్ డైరెక్టర్స్ జక్కుల అనిల్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్ నాయకులు గుర్రం రమేష్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, జాడి రాజు, మేడి శంబయ్య, పెద్ది శ్రీనివాస్, నల్లాల అఖిల్, యామ తిరుపతి, గుంటి స్వరూప, గర్శకుర్తి సునీత, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కళ్యానపు శ్రీనివాస్,రజాక్, గంగాధర్, పల్లపు కుమార్,గంగారాం, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్, గొల్లె సంపత్, బొడిగె తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జేబీ రాజు 85వ జన్మదిన వేడుకలు



చొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కట్టే కోల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జేబీ రాజు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వ హించారు ఈ మేరకు హైదరాబాదులోని రవీంద్రభారతిలోతెలంగాణ భాష సంస్కృతిక శాఖ శృతిలయ ఫౌండేషన్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కట్టె కోలా శ్రీనివాసరావుఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి రాష్ట్ర సాంస్క ృతిక శాఖ చైర్పర్సన్ వెన్నెల మాజీమంత్రి గీతారెడ్డి పాల్గొని మాట్లాడారు జేబీ రాజు అని వర్గాల నాయకుడని అందరికీ ఆదర్శప్రాయుడని అభినవ అంబేద్కర్ గారి ఆయన సేవలను కొనియాడారు రాష్ట్రం నలుమూల నుంచి సుమారుగా 1000 మందికి పైగా జేబీ రాజు అభిమానులు తరలివచ్చి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా అటుకుల శ్రీనివాసరావు రూపొందించిన స్వచ్ఛ లోగోను ఆవిష్కరించారు వారు రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు

## దుప్పట్లు పంపిణీ చేసిన దారుల్ ఖైర్ సొసైటీ

చొప్పదండి ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని జామా మస్జీద్ లో దారుల్ ఖైర్ సొసైటీ చైర్మన్ డా ఖుద్దుస్ ముస్లిం మైనారిటీ మండల పట్టణ అధ్యక్షుడు, మాజీ కో ఆప్షన్ మెంబర్ జహిరోద్దీన్, జామా మస్జీద్ అధ్యక్షులు అబిద్ అలీ ఆధ్వర్యం లో కుల మతాలకు అతీతంగా నిరుపేద మహిళలకు, వృద్దులకు, చిన్నా పిల్లలకు దుప్పట్లు పంపిణి చేశారుఈ కార్యక్రమం లో చర్చ్ ఫాస్టర్ హనోక్, శివాలయం పంతులు జనగామ సత్యనారాయణ అయ్యగారు, బోడిగే వెంకన్న అయ్యప్ప స్వామి, దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు హాఫిజ్ రిజ్వాన్ సాబ్, నజీబ్ అహ్మద్, అహ్మద్ ఆల్ జైది, జమాల్, అజీమ్ ఖాన్ గౌసోద్దీన్, మున్సిపల్ కో ఆప్షన్ సమీనా సుల్తానా ఖాజా అలీ, మస్జీద్ ఇమామ్ సాజిద్ అలీ, షాబీర్, అసిఫ్, యాసీన్ ఖాన్, తిరుపతి రెడ్డి, జహంగీర్, కుల మతాలకు అతీతంగా 150 మంది మహిళలు, వృద్దులు, పాల్గొన్నారు...

## మల్యాలలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు

మల్యాల, ప్రభాతవార్త

దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేస్తూ ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి సంతాపం తెలుపుతూపూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు, ప్రధానిగా పదేళ్ల పాలనలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ,సమాచార హక్కు, విద్య, ఆహార భద్రత చట్టం తోపాటు, ఆధార్ కార్డు లాంటి సేవలందించాని వారు స్వర్గస్తులు కావడం చాలా బాధాకర మని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు



వీర బత్తిని శోభారాణి, దారం ఆది రెడ్డి, వెలమ లక్ష్మారెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మల్లేశం , ప్రశాంత్ ,హరినాథ్, రామాంజ నేయులు, సంజీవ్, రాజేశ్వర్ రెడ్డి ,ఇమామ్, తిరుపతిరెడ్డి ,ప్రసాద్, ప్రతాప్, వెంకటేష్ ,ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, గంగ స్వామి ,అనిల్, రాజు సల్మాన్ హనుమాన్లు వీరబత్తిని పృథ్వీరాజ్ పాల్గొన్నారు

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఇప్ప శ్రీనివాసరెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణానికి చెందిన జీవిత బీమా ఏజెంట్ పూదరి అనిల్ గౌడ్ రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ నుశుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విదిగా జీవిత బీమాను కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టె అశోక్,నాయకులు ముద్దం తిరుపతి,గుర్రం రమేష్ గౌడ్, గంగరాజు జక్కుల అనిల్, యామ తిరుపతి పెరుమండ్ల రవీందర్ అనిల్ శ్రీనివాస్ ,స్వప్న ఈర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**రామడుగు ప్రభాతవార్త** మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బూత్కూరి శంకర్ రూపొందించినరేకుర్తి లో నీ హనుమాన్ మార్బుల్స్ అండ్ గ్రానైట్స్ 2005 నూతన సంవత్సర క్యాలెండర్ను చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ మానవ దైనందిన జీవితంలో ముఖ్యమైనదని తెలిపారు క్యాలెండర్ ప్రకారమే మనందరం మన దిన చర్యలను ఏర్పాటు చేసుకుంటామని అన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్, దేశరాజు పల్లి తాజా మాజీ సర్పంచ్ కోల రమేష్, పార్టీ మాజీ మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి ముదిరాజ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, మామిడి కుమార్, అసిఫ్, గుర్రం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల పట్టణం, పలు గ్రామాలలో ఈనెల 28వ తేదీ శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ టౌన్ ట్రాన్స్ కో ఏఈ ఎం. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 132 కెవి హుజురాబాద్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 11 గంటల నుండి 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆయన తెలిపారు. హుజురాబాద్ పట్టణం, బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త:



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో ఆది శ్రీనివాస్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి, కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోమేధావి, మితభాషి, సౌమ్యుడు, స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా మన్మోహన్ సింగ్ మన యువతరానికి ఆదర్శం అన్నారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని వారి నిరాడంబర జీవితం, దేశం పట్ల వారి అంకిత భావం భావితరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రభుత్వం ఏడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, తర్రె లింగం, సామ మోహన్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పల్లి గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### -కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వకులభరణం శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



డిసెంబర్ 27మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని వేములవాడ రూరల్ కాంగ్రెస్ అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్ , వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు. రూరల్ మండల కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి అతని చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన ఆర్థిక మేధావి, కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదన్నారు. .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్,మార్కెట్ కమిటి డైరెక్టర్లు పాలకుర్తి పరశురాములు, పరశురాములు, హరి నందన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు కరుణాకర్ , జైపాల్ రెడ్డి,ఓబీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ మాజీ ఎంపీటీసీ లు గోవర్ధన్ రెడ్డి ,బొడ్డు రాములు , నాయకులు బండ శ్రీనివాస్,చిలుక ప్రభాకర్ ,నేదురి రమేష్. అచ్చ వినోద్, ఎడపల్లి అనిల్. రాకేష్ అన్ని గ్రామాల అధ్యక్షులు ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బీసీలు ఐక్యమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలి

### - రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవాధ్యక్షులు కొండ దేవయ్య

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఐక్యమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని రాష్ట్ర బీసీ సాధికారిక సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు వేములవాడ పట్టణం లోని మొదటి బైపాస్ రోడ్డు లో గల మున్నూరు కాపు సత్రం ఎదురుగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్య క్రమాలు నిర్వహించుటకు గాను వేములవాడ అనుకూలంగా ఉంటుందన్న ఉద్దేశ్యం తో వేముల వాడలో కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు బీసీ లు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని,బీసీలు ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా, విద్య, ఉపాధి పరంగా అభివృద్ధి చెందేందుకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు గత అసెంబ్లీ పార్ల మెంట్ ఎన్నికల్లో బీసీలకు చేసిన వాగ్దానాలను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు నెరవేర్చాలన్నారు.బీసీ జనాభా ప్రాతిపదికపై అన్ని ఎన్నికలల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నాయకు లను,మరియు నూతనంగా ఎన్నికైన పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యవర్గాన్ని సన్మానించారు



ఈ సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తుపూకారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఇళ్ళంధుల వెంకటేష్ ల తో పాటు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం జనరల్ సెక్రటరీ జెల్ల పెల్లి వేంకటేశ్వర రావు, సినిమా హీరో కిరణ్ , చలపతి రావు,బొప్ప దేవయ్య, మారం కుమార్,కూరగాయల కొమురయ్య, కొండ కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప మండల పడిపూజ కార్యక్రమం

### – భారీగా పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



అయ్యప్ప స్వామి మండల పూజ సందర్భంగా వేములవాడ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల పూజలో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకము, పుష్పార్చన నిర్వహించగా సాయంత్రం మండల పడిపూజ మహోత్సవం భక్తి పాటల తో అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారికి పంచభిషేకలతో పాటు పుష్ప లతో ప్రత్యేక అలంకరణ చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య తోపాటు పెద్ద సంఖ్యలో అయ్యప్పస్వామి భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన గాదె స్వామి అనారోగ్యంతో బాధ పడుతుండగా శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మచ్చుపేట గ్రామానికి చెందిన మార్త రాజమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. ఆయన వెంట సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు మధూకర్ తదితరులున్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

చందుర్తి డిసెంబరు 27 ప్రభాతవార్త :



భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నంగా ఉండడంతో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాడని గుర్తు చేశారు, రెండుసార్లు దేశ ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ అవినీతికి తావు లేకుండా పనిచేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్ నాయకులు పులి సత్యం గౌడ్, బొజ్జ మల్లేశం, మ్యాకల గణేష్, వట్టి మల్ల రవి, ప్రసాద్, బొల్లిపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శాత్రాజుపల్లి లో రోడ్డు ప్రమాదం

### -మల్యాలలో విషాదం

చందుర్తి,డిసెంబర్27:



వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన సంటి స్వాత్రిక్ (12) ఏళ్ల బాలుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది, మల్యాల గ్రామానికి చెందిన సంటి రాజు సరిత దంపతుల చిన్న కుమారుడు స్వాత్రిక్ క్రిస్మస్ పండగ సందర్భంగా శాత్రాజ్ పల్లి లోని అమ్మమ్మ ఇంటికి వెళ్ళాడు. అక్కడ సైకిల్ పై దుకాణం కు వెళ్లి ఇంటికి వస్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడి మృతదేహం స్వగ్రామైన మల్యాల కు తీసుకురావడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి,

## భాదిత కుటుంబాలకు మనోహర్ రెడ్డి పరామర్శ

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఒద్యారపు మోహన్ గత కొన్ని రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందాడు. అలాగే మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యక్షుడు కంటే రెడ్డి తండ్రి రాములు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఇరువురి కుటుంబ సభ్యులను శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పరమార్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మనోహర్ వెంట సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు గంగం మహేష్ రెడ్డి, దయ్యాల కమలాకర్, నర్సింగ్, గణేష్, దయ్యాల నారాయణ, ఎండీ బాబా, మల్లేశం, ఆకుల గంగారాం, సింగారపు గంగారెడ్డి, కొడిగంటి శ్యాం, నవీన్, మణిదీప్, మహేష్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## ఎస్సై నీ మర్యాదపూర్వకంగా కలిసిన తహరాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆర్.సదయ్య

శాయంపేట, డిసెంబర్ 27,ప్రభాతవార్త

శాయంపేట ఎస్సైగా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించన జక్కుల పరమేష్ ను గురువారం తహారాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రేణికుంట్ల సదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో తహారాపూర్ గ్రామ కొమ్ముల మల్లికార్జున్,కొమ్ముల పరమేశ్వర్ పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రామగిరి ప్రభాతవార్త :



రామగిరి మండలం లోని మధ్యాహ్న భోజన కార్మికుల మండల మహాసభ శుక్రవారం బొల్లపల్లి రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీ ఎన్నిక తో పాటు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ హాజరై మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులను వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, అరకొర మెస్ బిల్లులు పెంచుతూ రెండు కూరలు వండాలని, మార్కెట్లో ఏడు రూపాయలు కోడి గుడ్డు ఉంటే ఐదు రూపాయలు చెల్లిస్తూ అధికారులు కార్మికులను వేధిస్తున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తూ కోడిగుడ్లను, నిత్యవసర వస్తువులను మొత్తం అంగన్వాడికి ఎలాగైతే సరఫరా చేస్తారో అదేవిధంగా మాకు కూడా సరఫరా చేయాలని చేయని యెడల సంక్రాంతి తర్వాత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు .రామగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి లక్ష్మణ్, నూతనంగా ఎన్నికైనటువంటి మండల అధ్యక్షురాలు రజిత, ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు మా రామగిరి మండలం సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విజయ, కొత్తపల్లి సుజాత, సిద్ధ శైలజ, ముత్తెర వేణి సంజన, సునీత పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌కు ఘనంగా నివాళులు

మంథని ప్రభాతవార్త:

భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణానికి సం తాపంగా శుక్రవారం రాత్రి మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కొవ్వతులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందని అంబేద్కర్ చౌరస్తాలో ర్యాలీగా వెళ్లి మాజీ ప్రధాని మన్మోహన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన్మోహన్ సింగ్ 10 సంవత్సరాలపాటు దేశ ప్రధానిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చారని ఆయన హ్నాయలో భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లిందన్నారు. ఆయన లేని లోటు దేశానికి తీరని లోటు అని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా తీరని రోడ్డు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రామా సురేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పర్శవెన మోహన్ యాదవ్, పార్వతి కిరణ్, మంథని సత్యం, పేరవీణ



లింగయ్య, ఆరేళ్ల కిరణ్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి శోభయాత్ర

మంథని ప్రభాతవార్త:



అయ్యప్ప స్వామి మండల పూజ సందర్భంగా మంథనిలో శుక్రవారం రాత్రి ఘనంగా అయ్యప్ప స్వామి శోభయాత్ర నిర్వహించారు. అయ్యప్ప దేవాలయం నుండి ప్రారంభమైన శోభయాత్ర పట్టణంలోని పలు వీధుల్లో ఊరేగిస్తూ స్వామివారిని శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తుల డ్యాన్సులు పలువుని అలరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఎం ఎస్ రెడ్డి, నూకల శంకర్, రామారావు, జక్కుల చందు, అయిలయ్య తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల యూనియన్ సభ్యత్వ నమోదు స్వీకరణ

రామగిరి, ప్రభాతవార్త



మండలంలోని పాత్రికేయ లు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పెద్దపల్లి జిల్లా శాఖ సభ్యత్వ నమోదు స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ ఆదేశాల మేరకు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతరాజు సమ్మయ్య ద్వారా ప్రముఖ పాత్రికేయులు బొల్లవరం విజయానందరావు, బొల్లవరం వాసుదేవరావు, నేరెళ్ళ ప్రదీప్ కుమార్, కోండ్ర సుకుమార్ గౌడ్, గజ్జి రాజు, జెట్టవేని సంతోష్ లు సభ్యత్వాన్ని స్వీకరించారు. పాత్రికేయులు రోజువారి దిన చర్యలో భాగంగా వార్తలు సేకరించే క్రమంలో ఏమైనా ఇబ్బందులు కలిగిన అండగా ఉంటామని తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వర్కింగ్ జర్నలిస్టులకు వచ్చేటువంటి సంక్షేమ ఫలాలు, ఇళ్ల స్థలాలు ప్రతి ఒక్క జర్నలిస్టుకు అందే విధంగా కృషి చేయడం ఈ యొక్క యూనియన్ ముఖ్య ఉద్దేశం అన్నారు.

## అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు

**కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డా: వీరారెడ్డి**

రామగిరి ప్రభాతవార్త:

దేశంలోని అతి పెద్ద బొగ్గు గనుల సంస్థ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డాక్టర్ బి.వీరారెడ్డి శుక్రవారం అడ్రియాల గనిలో పర్యటించారు. తెలంగాణ ప్రాంతం సూర్యాపేట జిల్లాకు చెందిన డాక్టర్ బి.వీరారెడ్డి సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసి, కోలిండియా సంస్థ టెక్నికల్ డైరెక్టర్ గా పనిచేసి 31.8.2024న పదవీ విరమణ పొందారు. బొగ్గు గనులలో అపార అనుభవం కలిగిన వీరారెడ్డి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గత నెలలో టెక్నికల్ అడ్వైజర్ గా నియమించారు. ఈ క్రమంలో దేశంలోనే అతి పెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గని నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీరారెడ్డి ఈ ప్రాంతానికి పర్యటనకు రావడం జరిగింది. అడ్రియాల గనిలో జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె యాదయ్య, ఎస్ ఓ టు జీఎం గుంజపడుగు రఘుపతి, మేనేజర్ కొడం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పీ. రఘురాం, సీనియర్ పీఓ లట్టి రవిచంద్రలు, ఇతర అధికారులు ఈయనకు ఘన స్వాగతం పలికారు. గనికి బంగారు భవిష్యత్ : వీరారెడ్డి దేశంలోనే అతిపెద్ద గనిగా పేరుందిన అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ బి. వీరారెడ్డి అన్నారు. దేశంలో ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు ఉత్పత్తి తగ్గుతున్న దృష్ట్యా, భూగర్భగనులపై దృష్టి సారించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. 600 మీటర్ల లోతు నుండి 800 మీటర్ల లోతులో ఉన్న బొగ్గు తీయాలంటే ఇక అడ్రియాల లాంటి ఎన్నో లాంగ్ వాల్ గనులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గనిలో నాలుగు సీమ్ లు, 12 ప్యానల్స్ ఉన్నాయని, సుమారు 555 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతము అత్యధిక లాంగ్ వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు తొలగిస్తున్నారు అన్నారు ఎన్ని అష్ట కష్టాలు వచ్చినా అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు కలిసి ఈ గనిలో బొగ్గు ఉత్పత్తి సాధించడం వారి పట్టుదలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో రోడ్డు హెడర్స్ కంటిన్యూస్ మైనర్స్ వంటి యంత్రాలు ఈ గనిలో ప్రవేశపెడుతున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగులకు కష్టాలు తగ్గాలని ఉద్దేశంతో మ్యాన్ వైన్డింగ్ ఏయిర్ షాఫ్ట్ ను నిర్మించబోతున్నారన్నారు. అడ్రియాల గానే అభివృద్ధికి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతానికి విచ్చేసిన బి. వీరారెడ్డిని రామగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పీవీరావు ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ సింగరేణి గెస్ట్ హౌస్ లో ఘనంగా శాలువాతో సన్మానించారు.






## రోడ్లపై వదిలేసే ఆవులను గోసంరక్షణ కేంద్రాలకు తరలిస్తాం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి**

మంథని – ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని రోడ్లపైన ఆవులను యజమానులు నిర్లక్ష్యంగా వదిలేస్తే వాటిని మున్సిపల్ సిబ్బంది ద్వార గోసంరక్షణ కేంద్రాలకు తరలిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని గంగాపురి వద్ద ఐదు ఆవులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందటం పట్ల ఆమె దిగ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంథని మున్సిపల్ పరిధిల ఇష్టారాజ్యంగా ఆవులను రోడ్లపైన యజమానులు వదిలేస్తున్నారని ఎన్నిసార్లు చెప్పినను వారు పట్టించుకోవట లేదని అన్నారు. ఇకనుండి రోడ్లపైన ఉండే అవులను గోసంరక్షణ కేంద్రాలకు తరిలించటం జరుగుతుందని ఇప్పటికైన ఆవుల యజమానులు ఆవులను తమ ఆధీనంలో ఉంచుకోవాలని ఆమె కోరారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామికి మహా పుష్పాభిషేకం

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం మండల పూజ సందర్భంగా స్వామివారికి వైభవంగా మహా పుష్పాభిషేకం నిర్వహించారు. వేదోక్తంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు అనంతరం గోదావరి నది తీరంలో స్వామివారి ఉత్సవ విగ్రహానికి చక్ర స్నానం చేయించారు. అనంతరం వేద పండితులు వొజ్జల గణేష్ శర్మ, మారుపాక ప్రశాంత్, అవధానుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయంలో మూలమూర్తికి వేద మంత్రోచ్చారణల మధ్య వివిధ రకాల 15 క్వింటాళ్ల పుష్పాలతో మహా పుష్పాభిషేకాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. భారీ ఎత్తున తీసుకోవచ్చిన వివిధ రకాల పుష్పాలతో ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. భక్తులు భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, , నూకల శంకర్, దాసరి రాజేశం, ఎంఎస్ రెడ్డి, జక్కుల చందు, గుండా రాజు, తంగళ్ళపల్లి జగదీష్, వొడ్నాల సహేందర్, రాచర్ల రమేష్, నార్ల భాస్కర్, రాజు, పాత సంతు, రామారావుతో పాటు అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని చేయించిన అనంతరం ఊరేగింపుగా దేవాలయానికి భక్తులు తీసుకురాగా దేవాలయ ప్రాంగణం ప్రధాన గేటు నుండి భక్తులు మహిళా భక్తులు ఇరువైపులా పూల బుట్టలతో స్వామివారి పైన అభిషేకంలో చల్లుతూ దేవాలయంలోకి వచ్చా విగ్రహం అత్యంత భక్తి శ్రద్దలతో తీసుకువచ్చారు. ఈ పుష్పయాగన్ని తిలకించడానికి మంథని ప్రాంతంలోని నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## మాజీ ఎంపీపీ కోలేటికి మాతృవియోగం

రామగిరి ప్రభాతవార్త



ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతికి మాతృవియోగం కలిగింది. మారుతి తల్లి సుశీలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. కాగా ఆమె ఆరోగ్యం కుదుట పడకపోవడంతో కమాన్పూర్ మండల కేంద్రంలోని ఇంటికి తీసుకువచ్చారు. గత పది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రోజున మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు కాంగ్రెస్ నేత దుద్దిళ్ల శీను బాబు, సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆమె మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఆర్థిక సంస్కరణ. ల దిక్సూచి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుభారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. భారత దేశ ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్, ఆయన మృతి దేశానికి తీరని లోటు.. ఆర్థిక మాంద్యం నుండి భారత దేశాన్ని కాపాడేందుకు ఆర్థిక సంస్కరణలు చేపట్టారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడి లో పెట్టడం తో పాటు, ఆర్థికాభివృద్ధికి కృషి చేశారు. ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పారదర్శక పాలన సాగించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి, గ్రామీణ నిరుపేదలకు పని కల్పించి, వారి ఉపాధికి భరోసా కల్పించారు. అవినీతి పాలన అంతం చేసేందుకు, పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టాన్ని అమలు చేసి, సామాన్యుల చేతికి సమాచార హక్కును చేరువ చేసి, అధికారుల్లో జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి మన్మోహన్ సింగ్ పాలన కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారు. నిరుపేదల ఆకలి తీర్చి, ఆహార భద్రత కల్పించేందుకు ఆహార భద్రత చట్టం అమలు చేశారు. మన్మోహన్ సింగ్ మృతి తో దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ బండ శంకర్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి రాజేందర్ , మనసుర్, దుర్గయ్య పొలాస నందయ్య, నిశాంత్ రెడ్డి, గాజుల రాజేందర్ గంగాధర్ చాంద్ పాషా మహేష్ రాధా కిషన్ స్వామి రెడ్డి గుండా మధు తదితరు పాల్గొన్నారు

## కెజిబివి పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





గడిచిన 17 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి డిమాండ్ల సాధన కొరకు చేస్తున్న సమ్మెను విరమింప జేయడానికి, చర్చలు జరిపి పరిష్కరించాల్సిందిపోయి, ప్రభుత్వ ఉపాధ్యాయులతో సర్దుబాటు పేరుతో ఉద్య మాన్ని నీరుగార్చాలని చేసే ప్రయత్నం సరికాదని జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు కొక్కుల రాంచంద్రం, ఎడ్ల గోవర్ధన్ లు అన్నారు. ఈ నిర్ణయాన్ని టీపీటీఎఫ్ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లాశాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొక్కుల రాంచంద్రం, ఎడ్ల గోవర్ధన్ లు అన్నారు.

## కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన డిఇవో

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇవో రాము. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు గత 18 రోజులుగా సమ్మె చేస్తుండగా గొల్లపల్లి కస్తూర్బా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయు రాల్లు సమ్మెలో ఉండటంతో డిఇవో రాము గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయిలో శుక్రవారం నుండి సమ్మెకు దిగుతామని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు నోటీసు ఇచ్చిన సందర్భంగా కేజీబీవీ పాఠశాలకు కేటాయించిన ఇతర ఉపాధ్యాయులు హాజరయ్యారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజన సదుపాయాలు, గుడ్లు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలను తనిఖీ చేశారు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. చలికాలం సందర్భంగా విద్యార్థి నిలకు అందించిన గీజర్లను అమర్చారా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిబ్బంది బొల్లారపు శ్యామల, స్వరూప, ఉన్నారు

### తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం వైస్ ప్రెసిడెంట్ గా మామిడాల శ్రీనివాస్ కుమార్

**బుగ్గారం ప్రభాతవార్త 27 డిసెంబర్ :**




జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం గంగాపూర్ గ్రామానికి చెందిన మామిడాల శ్రీనివాస్ కుమార్ తండ్రి పేరు జనార్ధన్ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం వైస్ ప్రెసిడెంట్ గా జగిత్యాల లో జరిగిన పద్మశాలి సంగం ఎన్నికల్లో భాగంగా ఎన్నుకున్నారు సందర్భంగా అఖిల భారత పద్మ శాలి సంఘం అధ్యక్షులు కంద గట్ల స్వామి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమరతపు మురళీ యూత్ ప్రెసిడెంట్ అంబరిశ్రీనివాస్ గ్రేటర్ హైదరాబాద్ సెక్రటరీ కల్లె పెల్లి నేత గార్లకు ధన్యవాదాలు తెలిపారు పద్మశాలి సంగం

### సుద్ధముక్కపై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రం

**చందుర్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయుడు సుద్ద ముక్క( చాక్ పీస్)పై వేసి పలువురి మన్ననలు పొందాడు, చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నరేష్ సుద్ద ముక్కపై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రాన్ని గీసి అబ్బురపరిచాడు. శుక్రవారం మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలియజేస్తూనే తన కళా నైపుణ్యంతో చిత్రాన్ని గీసి ఆకట్టుకున్నాడు, ఉపాధ్యాయుడు నరేష్ గతంలో పలువురు మహనీయుల చిత్రాలను సుద్ద ముక్కలపై గీశాడు.

### ఘనంగా అయ్యప్ప మెట్ల పూజ

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండలంలోని చిల్వకోడూరు గ్రామంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి గుట్టపై ఉన్న ఆలయంలో తాండ్ర వినోద లక్ష్మణ్ గౌడ్ ధర్మకర్తల ఆధ్వర్యంలో అయ్యప్ప మెట్ల పూజ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు చండీ ఉపాసకులు ఈదుల వాడ వినయ్ శర్మ కరకముల చేత శ్రీ గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, గౌరీ దేవి, శ్రీ చక్ర అర్చన, శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం, మెట్ల పూజ, జ్యోతి ప్రజ్వలన, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి పేట తుల్లి ఆటలు, నృత్యాలు, పాటలతో, అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గండె వేణు, గంధం పరంధాములు, అల్లాడి వెంకన్న, తొట్ల లక్ష్మీరాజం, బొమ్మెన కుమార్, పప్పుల వెంకన్న, గర్వందుల గంగన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**చందుర్తి డిసెంబర్ 27 ప్రభాత వార్త**

చాలీచాలని వేతనాలతో గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు మల్యాల నర్సయ్య అన్నారు, జిల్లా కమిటీ పిలుపుమేరకు టోకెన్ సమ్మె కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం బీ ఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఏడాది పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికుల సమస్యలను పరిష్కరించి పనికి తగ్గ వేతనాన్ని అందజేయాలన్నారు, అర్హత కలిగిన కారోబార్లను పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలన్నారు, శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు ఆందోళన చేపడుతామన్నారు, ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఘన నివాళులు

**బుగ్గారం ప్రభాతవార్త :**



బుగ్గారం ప్రధాన కుండలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పువ్వుల మాలవేసి నివాళులర్పించారు వేముల సుభాష్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నిన్న మృతి చెందడం జరిగిందన్నారు డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి ఎనలేని సేవలందించారన్నారు అన్నారు కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దేశాన్ని ఆర్థిక సంక్షేమ రంగం నుండి అభివృద్ధి బాటలో నడిపించి దేశంలో అనేక సంస్కరణలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవచేశారని ,వారు లేనిలోటు పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, బండారి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి, చాట్ల విజయ భాస్కర్, అధికార ప్రతినిధి పూసాల తిరుపతి, నాయకులు ఆకుల విష్ణు, కడారి తిరుపతి, సింగసాని స్వామి, మంధపెల్లి అంజయ్య, గోలి మహేందర్ రెడ్డి, ఇస్లావత్ రవినాయక్, అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, మద్దెల సుధీర్, కుంచె రాజేందర్, దీకొండ మహేందర్, చాట్ల ప్రశాంత్, బొడ్డు రమేష్, శ్రీరాం అంజయ్య, ఐల్నేని వంశీధర్ రావు, ,లింగంపల్లి మహేష్, మారం కొమురయ్య, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, నేరెళ్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు...

# కలెక్టర్‌కు యూనిసెఫ్ ప్రశంస



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని యూనిసెఫ్ ప్రశంసిస్తూ, లేఖను శుక్రవారం యూనిసెఫ్ రాష్ట్ర వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్ అందజేశారు. జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలకు నాంది పలుకుతూ,అమలుచేస్తున్నందుకు కలెక్టర్ కు ఈ గౌరవం దక్కింది.. పారిశుద్య కార్మికుల రక్షణ,భద్రతా,గౌరవం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారికి వివిధ సౌకర్యాలు కలెక్టర్ కల్పించారు.. కలెక్టర్ కు యూనిసెఫ్ మూడు రాష్ట్రాల చీఫ్ జిలాలెమ్. బి. టఫస్సీ సంతకముతో కూడిన ప్రశంసలేఖను జిల్లా కలెక్టరేట్ లో అందజేశారు..ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ రాష్ట్ర కన్సల్టెంట్ ఫణీంద్ర కుమార్ ,జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ జిల్లా సమన్వయకర్తలు రమేష్, వేణు ప్రసాద్, క్లస్టర్ ఫెసిలిటేటర్లు కళ్యాణి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కెజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన డి ఇ వో



**గొల్లపల్లి ప్రభాతవార్త :** గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఇ వో రాము.సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు గత 18 రోజులుగా సమ్మె చేస్తుండగా గొల్లపల్లి కస్తూర్బా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాల్లు సమ్మెలో ఉండటంతో డిఇవో రాము గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయిలో శుక్రవారం నుండి సమ్మెకు దిగుతామని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు నోటీసు ఇచ్చిన సందర్భంగా కేజీబీవీ పాఠశాలకు కేటాయించిన ఇతర ఉపాధ్యాయులు హాజరయ్యారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వంటగదిని పరిశీలించి విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజన సదుపాయాలు,గుడ్లు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసు కున్నారు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలను తనిఖీ చేశారు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.చలికాలం సందర్భంగా విద్యార్థి నిలకు అందించిన గీజర్లను అమర్చారా అని అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట సిబ్బంది బొల్లారపు శ్యామల,స్వరూప, ఉన్నారు.

# కొత్త సంవత్సరం వేడుకల్లో.. గీత దాటితే.. తాటతీస్తాం

**- ఏసిపి హెచ్చరికలు.. జమ్మికుంటలో విస్తృత తనిఖీలు**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రేపు రానున్న 2025 కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ సంతోషమైన శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని, 31వ తేది డిసెంబర్ పేరున ఎవరైన చట్టాన్ని అదిగమించి, ఆరుబయట రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, ప్రధాన రహదారి కూడళ్లలో మద్యమత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన, హద్దులు దాటిన చట్టపరంగా తాటతీస్తామని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారి (ఏసిపి) సిహెచ్ శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. శుక్రవారం ఆకస్మికంగా జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్థానిక అధికారులతో కలిసి, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, షాపింగ్ మాల్ కూడళ్ళ, ప్రధాన రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ కొత్త సంవత్సరం సందర్భంగా ఎవరైన ప్రజలకు ఇబ్బంది కలిగేటట్లు ప్రవర్తించిన, ఎవరి మీదనైన అనుమానాలు కల్గిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఏసిపి అధికారులకు, పౌరులకు సూచించారు. న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఏసిపి ప్రజలకు సూచించారు. న్యూ ఇయర్ సందర్భంగా నిబంధనలకు విరుద్దంగా ఆరుబయట మద్యం సేవించడం, ఇతర చోట్ల గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను వినియోగించినట్లు ఇసుమంతైన సమాచారం అందుతే.. ఎంతటి స్థాయి వారినైన ఉపేక్షించేదిలేదని ఏసిపి శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. 31 డిసెంబర్‌న అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్‌లు, బ్యాంకెట్ హాల్స్, కమ్యూనిటీ ఫంక్షన్ హాల్‌లు ఎక్కడ కూడా అనుమతులు లేకుండా కొత్త సంవత్సర సెలబ్రేషన్స్ చేయకూడదని, మద్యం అనుమతించడం జరగదని ఏసిపి శ్రీనివాస్‌జీ స్పష్టం చేసారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్, శంకరపట్నం, వీణవంక, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌ల పరిధిలో, 28వ తేది ఉదయం నుండి 1వ తేది వరకు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేసినట్లు ఏసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, రూరల్ సిఐ సందీప్, వీణవంక ఎస్సై తోట తిరుపతి, ఇల్లందకుంట ఎస్సై రాజ్‌కుమార్, ఎక్సైజ్ ప్రొఫెషనరీ ఎస్సై భార్గవ్‌లతో పాటు 30మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భవాని చూపు సజీవం

**- ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగులు**





**హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:** హుజురాబాద్ పట్టణం గాంధీ నగర్‌కు చెందిన గౌరిశెట్టి భవాని గురువారం గుండె పోటుతో మృతి చెందింది. జమ్మికుంట వ్యాపారి కాసం నగేష్ సమాచారం మేరకు.... గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్, రావి కంటి రాజేందర్, యోగ గురువు నరహరి నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు, సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ రాజేంద్ర ప్రసాద్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త గౌరిశెట్టి శ్రీనివాస్, కూతురు సంయుక్త, సహకరించిన వంగల రమేష్ జిరాక్స్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, డీలర్ కాసం నగేష్, రావికంటి రాజేందర్ లకు, బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీసత్య సాయిబాబా దుప్పట్ల పంపిణీ



**మేడిపల్లి, ప్రభాతవార్త :** భగవాన్ శ్రీసత్య సాయిబాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో మండలంలోని కొండాపూర్ గ్రామంలోని నిరుపేదలకు చలి తీవ్రత అధికంగా ఉన్న కారణం చేత అండగా ఉండాలని పేదలకు దుప్పట్లను శుక్రవారం అందజేశారు. శ్రీసత్యసాయిబాబా ఆధ్వర్యంలో 10మందికి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ వద్దగట్ల గణేశం, యూత్ కన్వీనర్ గాదె రత్నాకర్‌చారి, వద్దగట్ల జగదీశ్వర్, గుడిసెల వెంకటేష్, జనార్దన్, మహిళా కన్వీనర్ మెన్నెని గంగమ్మ, చౌదరవు గిరిజా, అనుమల గంగమ్మ, మరిపల్లి మల్లమ్మ, త్రివేణి, హరిత, స్వామి, సుమలత, భక్తులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ భారతదేశానికి చేసిన సేవలు విశిష్టమైనవని, చారిత్రాత్మకమైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి మన్మోహన్ సింగ్ సంస్మరణ సభకు హాజరై ఆయన మాట్లాడారు.. మన్మోహన్ సింగ్ భారత దేశ దశ దిశ మార్చారన్నారు. ఇతర దేశాలకు దీటుగా భారతదేశాన్ని అభివృద్ధి పథాన పయనింపచేశారనీ, నేడు దేశానికి ఎంతో గౌరవాన్ని చేకూర్చారని చెప్పారు. పలు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో విద్యావేత్తగా, సౌమ్యుడిగా, దౌత్య వేత్తగా ఖ్యాతి గడించారని తెలిపారు.ఎన్నో సంస్కరణలకు ఆద్యుడు మన్మోహన్ సింగ్ అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. వారి ఆధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రం సాధించిందని అన్నారు. పలు మార్పులు తీసుకువచ్చి ప్రజల హృదయాలు చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. విద్యాసంస్థల సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం తెలుపుతూ శుక్రవారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశ పెట్టి దేశ ఆర్థిక వృద్ధి రేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మన్మోహన్‌సింగ్ చిత్తశుద్ధి ప్రజా సేవ పట్ల అంకిత భావం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, నాయకులు పాతపల్లి ఎల్లయ్య తదితరులున్నారు.

# గల్ఫ్ బాధితుడికి అండగా ఆది

**ఆచూకీ కనిపెట్టాలని ఎంబీసీకి లేఖ రాసిన ప్రభుత్వ విప్**



**మేడిపల్లి, ప్రభాతవార్త :** బతుకుదెరువు నిమిత్తం మూడు నెలల కిందట సౌదీ వెళ్లి నెల రోజుల నుండి ఎలాంటి ఆచూకీ లేని మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామానికి చెందిన మందుల దేవరాజం ఆచూకీ కనుక్కొని స్వదేశానికి క్షేమంగా వచ్చేలా చూడాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంబీసీ అధికారులను కోరారు. మూడు నెలల క్రితం బతుకుదెరువు నిమిత్తం సౌదీ దేశంలోని జద్దనగరంలో ఒక కంపెనీలో చేరడం జరిగింది. గత నెల రోజులుగా మందుల దేవరాజం, తమ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఫోన్ చేయడం లేదని, తెలిసిన వాళ్ల వెళ్లిన తన ఆచూకీ తెలియడం లేదని, కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సంప్రదించగా ప్రభుత్వ విప్ తక్షణమే స్పందించి దేవరాజం ఆచూకీ కనిపెట్టవలిసిందిగా కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇండియన్ ఎంబసీ, సౌదీ అరేబియా దేశానికి లేఖ రాసి అధికారులతో మాట్లాడడం జరిగింది. దేవరాజం ఆచూకీ కోసం అధికారులతో మాట్లాడడం జరిగిందని, వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.